సూర్య
www.suryaa.com
ఆదివారం
2.2.2025



## ఇంద్రవెల్లి కొండల్లో

# కదిలిన దండు

## ఛైర్మన్‌తో ముఖాముఖి



నూకారపు సూర్యప్రకాశరావు
చైర్మన్, నేటి దిన పత్రిక సూర్య

ఎన్ఆర్ నారాయణ మూర్తి, ఎస్ ఎన్ సుబ్రహ్మణ్యన్ లాంటి ప్రముఖులు దేశ ఆర్థిక వృద్ధికి ఎక్కువ గంటలు పనిచేయాలని సూచించిన నేపథ్యంలో..వర్క్-లైఫ్ బ్యాలెన్సింగ్పై విస్తృత చర్చ జరుగుతోంది. ఆర్థిక సర్వేలోనూ పనిగంటల అంశం ప్రస్తావనకు వచ్చింది. వారానికి 60 గంటలకు మించి పని చేయడం వల్ల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుందని ఆర్థిక సర్వే హెచ్చరించింది. వివిధ అధ్యయనాల నివేదికలను ఇందులో ప్రముఖంగా ప్రస్తావించింది. మీరుమంటారు

= అంపిలి విజయకుమార్, విశాఖపట్నం

మీరన్నది నిజమే విజయ్ కుమార్ గారూ...

ఆర్థిక సర్వే 2024-25 ప్రకారం.. "ఆఫీసుల్లో ఎక్కువ సేపు గడపడం మంచిది కాదు. రోజుకు 12, అంతకంటే ఎక్కువ సేపు పనిచేసే వ్యక్తులు అనారోగ్యం బారినపడే అవకాశం ఉంది. వారానికి ఎక్కువ గంటలు పని చేయడం ఆరోగ్యానికి హానికరం. ఎక్కువ పని గంటలతో ఉత్పాదకత పెరిగినా.. వారానికి 55-50 గంటల మధ్య పని చేయడం ఆరోగ్యాన్ని దెబ్బ తీయడమేనని డబ్ల్యూహెచ్వో-ఐఎల్వో నివేదిక స్పష్టం చేసింది" అని ఆర్థిక సర్వే వెల్లడించింది. అలాగే.. సుదీర్ఘంగా ఒకే దగ్గర ఎక్కువ గంటలు పని చేయడం మానసిక ఆరోగ్యాన్ని క్షీణింపజేస్తుందని సపెయిన్ లాబ్స్ సెంటర్ ఫర్ హ్యూమన్ బ్రెయిన్ అండ్ మైండ్ స్టడీ రిపోర్ట్ను ఎకనామిక్ సర్వే హైలెట్ చేసింది.

పని గంటలపై పరిమితులు విధించడం ఆర్థిక వృద్ధికి అవాంతరాన్ని కలిగించొచ్చని సర్వే అభిప్రాయపడింది. అలాగే కార్మికుల సంపాదన సామర్థ్యాన్ని దెబ్బ తీసే అవకాశం లేకపోలేదని తెలిపింది. సౌకర్యకర పని గంటల విధానం భారతదేశాన్ని ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా ఉంచుతుందని.. ఈ చర్యలతో చిన్న, మధ్య తరహా పరిశ్రమల వృద్ధికి తోడ్పడుతుంది అని ఆర్థిక సర్వే సూచించింది.

బడ్జెట్ సమావేశాల్లో భాగంగా శుక్రవారం పార్లమెంట్ ఉభయ సభలనుద్దేశించి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రసంగించారు. అనంతరం 2024-25 ఆర్థిక సర్వేను కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ లోక్సభలో ప్రవేశపెట్టారు. గత సంవత్సర కాలంలో దేశ ఆర్థిక పనితీరును.. రాబోయే సంవత్సరంలో ఆర్థికంగా ఎదురయ్యే సవాళ్లను ముందుగానే అంచనా వేసి చెప్పేదే ఆర్థిక సర్వే. ఆర్థిక మంత్రిత్వశాఖకు చెందిన ఎకనామిక్ అఫైర్స్ డిపార్ట్మెంట్లోని ఎకనామిక్ డివిజన్ ఈ సర్వేను రూపొందిస్తుంది.

2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పార్లమెంట్లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ..ఈసారి బడ్జెట్లో ఎవరిపై వరాల జల్లు కురిపించనున్నారనే విషయంపై అందరు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. పన్నులు కట్టేవాళ్లకు బడ్జెట్లో ఎలాంటి ఉపశమనం ఉంటుందనేది కాసేపట్లో తేలిపోనుంది. మధ్య తరగతికి ఎటువంటి లబ్ధి ఉంటుందనేది కూడా తేలనుంది. తెలంగాణ పరిస్థితి ఏమిటి సార్..

ఆర్ల వియలక్ష్మి , హైదరాబాద్

అవును విజయగారూ.... మీరన్నట్లు బడ్జెట్కు ముందు రోజు కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఆర్థిక సర్వేను ప్రకటించింది. ఆ సర్వేలో పన్నుల వసూళ్లలో తెలంగాణ టాప్లో ఉంది. ఈ విషయాన్ని పార్లమెంట్లో కేంద్ర ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన ఆర్థిక సర్వేలో వెల్లడించారు. 15 పెద్ద రాష్ట్రాలతో పోల్చితే 88 శాతం సొంత పన్నుల రాబడుల్లో తెలంగాణ టాప్లో నిలిచినట్లు వెల్లడించారు.

గతేడాది సెప్టెంబరులో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (%మీవీజు%) విధానాన్ని ఆర్థిక సర్వేలో ప్రత్యేకంగా ప్రశంసించారు. 100 శాతం గ్రామీణ త్రాగునీరు సరఫరా కలిగిన రాష్ట్రంగా తెలంగాణ ఘనత సాధించిందని సర్వేలో పేర్కొంది. ప్రజలకు రక్షిత తాగునీరిచ్చేందుకు కేంద్రం జల్ జీవన్ మిషన్ను ప్రవేశపెట్టగా..100 శాతం అమలు చేస్తున్న 8 రాష్ట్రాల్లో తెలంగాణ కూడా ఉందని చెప్పారు. ఇక ఐటీ సేవల్లోనూ తెలంగాణ సత్తా చాటిందన్నారు. ఐటీ సేవల్లో తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలు ముందు వరసలో ఉన్నాయని సర్వేలో వెల్లడించారు. ఐటీతోపాటు హైదరాబాద్లో ఆర్థిక సేవలందించే ఫిన్టెక్లు రావటం కారణంగా ఆఫీసులు, నివాస స్థలాలకు గిరాకీ పెరిగిందని తెలిపారు.

డ్రోన్ల ద్వారా వ్యాక్సిన్లు, మందులను సరఫరా చేసేందుకు ప్రపంచ ఆర్థిక వేదిక ప్రాజెక్టు అమలు చేస్తోందని చెప్పారు. 2021 సెప్టెంబరులో తెలంగాణ ప్రభుత్వం ఉమ్మడి సహకారంతో వికారాబాద్ జిల్లాలో అమలు చేస్తున్న ప్రాజెక్టు ఆసియాలోనే ప్రప్రథమమని ఆర్థిక సర్వేలో పేర్కొన్నారు. చైనా తర్వాత ఎక్కువ పరిమాణంలో సిమెంట్ను ఇండియా ఉత్పత్తి చేస్తుండగా.. 13 రాష్ట్రాల్లో 87 శాతం సిమెంట్ పరిశ్రమలు ఉన్నాయన్నారు. వీటిలోల్లోనూ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ముందు వరసలో ఉన్నాయని చెప్పారు. తెలంగాణలో 86 శాతం భూములకు సాగు నీరందుతోందని తెలిపారు. మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దడంలో వి-హబ్ దేశానికి రోల్ మోడల్గా నిలిచిందని ఆర్థిక సర్వేలో తెలిపారు.

## లెజెండ్

# సాహసికుడు బినిత్య స్వాప్నికుడు నేతాజీ



(గతవారం తరువాయి)

భారత్ ను బ్రిటిష్ వారి కబంధహస్తాల నుండి విముక్తి కల్పించాలనే ఉద్దేశంతో నేతాజీ జర్మన్ చేరుకున్నారు. హిట్లర్ సాయంతో యూరప్ లో జర్మన్లకు పట్టుబడిన భారతీయ యుద్ధ ఖైదీలతో జర్మనీలో "ఆజాద్ హింద్" సైన్యాన్ని ఏర్పాటు చేశారు. భారతదేశ స్వాతంత్ర పోరాటానికి ప్రపంచ దేశాల మద్దతు పొందిన మహానేత. ప్రపంచ యుద్ధం పసిఫిక్ ప్రాంతానికి వ్యాపించింది. జపాన్ బ్రిటన్ కు వ్యతిరేకంగా యుద్ధంలో పాల్గొన్నది. 1942లో సింగపూర్ జపాన్ వశం అయింది. బ్రిటిష్ వారు తీసుకెళ్లిన భారతీయ సైనికులను ఉద్యోగులను యుద్ధ ఖైదీలను జపాన్ కు అప్పగించారు. వారితోనే "ఇండియన్ నేషనల్ ఆర్మీని" స్థాపించారు .1943 వ సం"లో జపాన్ చేరుకున్న నేతాజీ జపాన్ సహాయం పొందారు. సింగపూర్ భారత స్వేచ్ఛా దళానికి కేంద్రమైంది. అక్కడ నుండే సుభాష్ చంద్రబోస్ బినేతాజీబి చలో ఢిల్లీ అనే నినాదం ఇచ్చి స్వాతంత్ర ఉద్యమానికి జవసత్వాలు ఇచ్చిన జాతీయ వీరుడు నేతాజీ. 1943 అక్టోబర్లో 21వ తేదీన నేతాజీ నాయకత్వంలో సింగపూర్లో "స్వేచ్ఛా భారత తాత్కాలిక ప్రభుత్వం" ఏర్పాటు అయింది .ఈ ప్రభుత్వాన్ని జపాన్' ఇటలీ జర్మనీ 'బర్మా 'థాయిలాండ్ నేషనల్ చైనా 'ఫిలిప్పిన్స్' మంచూరియా దేశాలు ఆజాద్ హింద్ ఫౌజ్ తాత్కాలిక ప్రభుత్వాన్ని గుర్తించాయి.

1944 ఫిబ్రవరి 4వ తేదీన ఒక చారిత్రాత్మక సంఘటన జరిగింది. అదే రోజు జాతీయ సైన్యం రెండవ స్వాతంత్ర సమరానికి ప్రారంభోత్సవం జరిగింది .మార్చి 18వ తేదీన భారత జాతీయ సైన్యాలు బర్మా సరిహద్దులు దాటి భారత్ విజయం కొరకు మాతృభూమిలో ప్రవేశించాయి. భారత జాతీయ సైన్యపు దళాలు భారత బిబర్మా సరిహద్దు వద్ద "ఇంపాల్ "లోయ ప్రాంతంలో "కోహిమా "ప్రాంతంలో శత్రువులతో హోరాహోరి పోరాడి స్వాతంత్ర సంగ్రామాన్ని నిర్వహించాయి. "ఇంపాల్ "భారత జాతీయ సైన్యం హస్తగతమైంది. బ్రిటిష్ పాలన దెబ్బతింటుందని అనుకున్నారు. భారత జాతీయ సైన్యాన్ని 'ఇంపాల్' కు 3 మైళ్ళ దూరంలో లార్డ్ మౌంట్ బాటెన్ అడ్డుకున్నారు. భారతీయ సైనిక దళాలు ఉపసంహరించబడినాయి. బిబ్రిటీష్ వారి గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన మహావీరుడు. నేతాజీ.

నేతాజీ బినేతాజీ జైహింద్ అనే నినాదం ద్వారా స్వాతంత్ర సమరాన్ని తీవ్రతరం చేశారు. బ్రిటిష్ వారి గుండెల్లో రైలు పరిగెత్తిన మహావీరుడు నేతాజీ.

ఆజాద్ ఫౌజ్ ను స్థాపించి మొట్టమొదటిసారిగా 1200 మంది స్త్రీలను సైన్యంలో నియమించిన మహిళాభ్యుదయవాది. మహిళా శక్తిని మాతృదేశ విముక్తిలో భాగస్వామ్యం కల్పించిన అభ్యుదయ వాది. ఆదర్శవాది .

నేతాజీ .1945 ఆగస్టు 16వ తేదీన జపాన్ సైనిక అధికారి పిలుపుమేరకు తన అనుచరుడైన కర్నల్ హబీబుర్ రహమాన్తో కలిసి బ్యాంకాక్ నుండి బయలుదేరారు. అదే నేతాజీ సుభాష్ చంద్రబోస్ అంతిమయాత్ర. ఆగస్టు 22వ తేదీలో టోక్యో రేడియో నేతాజీ ప్రయాణం చేస్తున్న విమానం "ఫార్మోజాలో" నేల కూ లిందని ప్రకటించింది. నేతాజీ మరణించారని ప్రకటించింది .ఇప్పటికీ నేతాజీ మరణంపై అనేక సందేహాలు ఉన్నాయి.

బివరంతులు లేని జాతీయ నాయకులు నేతాజీబి

భారత రాజకీయాలను 25 సంవత్సరాలు ప్రభావితం చేసిన సుభాష్ చంద్రబోస్ కు జయంతిలే తప్ప వర్ధంతులుండవు.

నాకు రక్తం ఇవ్వండి మీకు నేను స్వాతంత్రం సాధిస్తానని నినాదాన్ని ఇచ్చి బ్రిటిష్ వారి గుండెల్లో రైలు పరిగెత్తించిన మహావీరుడు .

బియువతకు నేతాజీ స్ఫూర్తి ధాతబి యువతకు నేతాజీ గొప్ప స్ఫూర్తి ధాత.

భారతీయ యువతకు నేతాజీ జీవిత చరిత్రను బోధించాలి.

పాఠశాల కళాశాల స్థాయిలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జీవిత చరిత్రను పాఠ్యాంశంగా ప్రవేశపెట్టాలి.

ప్రభుత్వం నేతాజీ జీవిత చరిత్ర విద్యార్థులకు బోధించే విధంగా విద్యారంగ సంస్కరణ ప్రవేశపెట్టాలి. నేతాజీ ఉపన్యాసాలను వారి జీవితంలోని ముఖ్య సంఘటనలను గ్రంథస్తం చేయాలి. నేతాజీ ఆశయ సాధనకు పని చేయడమే దేశ ప్రజలు నేతాజీ సుభాష్ చంద్రబోస్ కు ఇచ్చే ఘనమైన నివాళి.నేతాజీ భావించినట్లు భారత దేశాన్ని అన్ని రంగాల్లో అగ్రస్థాయికి చేర్చడం అందరి బాధ్యత .నేతాజీ కలలుగన్న బలమైన భారత నిర్మాణంలో ప్రజలు క్రియాశీలక పాత్ర పోషించి భారత్ సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేయాలి.

నేదునూరి కనకయ్య 9440245771

## నవ కవిత్వం

### తెలుగుబాటపట్టండి



తెలుగుకు
వెలుగుంది తెరువుంది
రంగుంది హంగుంది

తెలుగుకు
తల్లివుంది అండవుంది
ఖ్యాతివుంది జాతివుంది

తెలుగుకు
బలముంది భవిష్యత్తుంది
గౌరవముంది గుర్తింపుంది

తెలుగుకు
వైభవముంది సౌరభముంది
ప్రాబల్యముంది ప్రాముఖ్యముంది

తెలుగుకు
తీపియుంది తీరువుంది
రుచివుంది శుచివుంది

తెలుగుకు
సమయమొచ్చింది
సందర్భమొచ్చింది
మెరిపిద్దాంరండి వ్యాపిద్దాంరండి

తెలుగుకు
లయవుంది నడకవుంది
సొగసుంది స్వరముంది

**గుండ్లపల్లి రాజేంద్రప్రసాద్**
**9177915285**

## లేఖలు




**ముఖచిత్ర కథనం**

**ఈ వారం కర్పూరి ఠాకూర్ గురించి గురించి ప్రత్యేకంగా రాసిన వ్యాసం చాలా బాగుంది. ఆయన రికార్డుల ప్రస్తావన బాఉ గంది. ఆదివారం అనుబంధంలో ప్రచురించిన వ్యాసం చాలా విశేషాలన** అన్ని పత్రికలకు విభిన్నంగా భిన్న అంశాలను ముఖపత్ర కథనాలుగా ప్రచురిస్తున్న మీకు, సంపాదక వర్గానికి, యాజమాన్యానికి ధన్యవాదాలు. ఈ తరహా మరిన్ని కథనాలు ప్రచురించాలని కోరుతున్నాము. సందర్భాను సారంగా మన పత్రికలో ప్రత్యేక వ్యాసా లు రాయించి ప్రచురిస్తున్న మీకు, సంపాదక వర్గానికి కృతజ్ఞతలు. తెలుగు భాషపైనా ఓ ప్రత్యేక కాలమ్ నిర్వహిస్తే బాగుం టుంది. భాషను మర చిపోయి బావ దారిద్రంలో ఉన్న వారికి ఉపయోగ పడుతుందని నా మనవి.

**– వారాంతపు రజనీ, వరంగల్**

**–బి మధుశేఖర్, హైదరాబాద్**

**సినిమా రివ్యూలు బాగున్నాయ్**

వారం వారం విడుదలవుతున్న చిత్రాలలో మంచి చెడ్డలను, నటీ నటులు, సాంకేతిక నిపుఫణుల పనితీరును అర్ధవంతంగా వివరి స్తున్న విశ్లేషకులకు ధన్యావాదా లు. ప్రధానంగా ధియేటర్లలోకి రాకుండా ఓటిటికే పరిమితమవు తున్న సినిమా లపైనా విశ్లేషణలే చేస్తుండటం హర్షించదగ్గది.

**– ముక్కామలపద్మావతి, హైదరాబాద్**

**కథలు బాగున్నాయి**

వారం వారం ప్రచురిస్తున్న కథలు బాగున్నాయి కొత్త రచయితలకు మీరం దిస్తున్న ప్రోత్సాహం బాగుంది. . రచిత కథనాన్ని బాగా నడిపిస్తున్నారు. మంచి రచ నలు అందిస్తున్న మీకు ధన్యవా దాలు

**–శ్రీవల్లి తన్మయ్, హైదరాబాద్,**

## మగువలకేనా మానం?



శీలం మాకేనా? మీకుండదా?
ఉంపుడు కత్తెలు – ఉంచుకున్నోళ్ళు
అంతా మీకు గర్వాలంకారాలు
సమాజంలో మాకే చెడ్డ పేరు
పైశాచికానందం పొందే మీకు
పైపై మా దేహాంగాలే కనిపిస్తాయి
గుండె లోపటి రక్తమందారాల
సువాసనలు
మీ నాసికా పుటాలకి చేరవు.
మీ నోరంతా బీడీల, సిగరెట్ల,
మద్యాల వాసనే!
ఆ మురికిలో మా నోరు ఎట్లా
పెట్టేది?
మా మనసుల్ని నలిపే ఆ చేతులు
ఇనప రాడ్లు!
మీ క్రూర దంతాలతో మా
హృదయతంత్రుల్ని కొరికేస్తారు!
Romance తెలీని మానసిక
రోగులు!
Sensitivity లోపం – మీలోని
మృగత్వానికి తార్కాణం.
Orgasm మీకొస్తే చాలా?
మాకొద్దా!?
ఆస్వాదించకుండా అనుభవించే
తత్వాలు మీవి!
అదే మగతనం అనుకొని,
మగువల్ని మంట్ల కలుపుతున్నారు.
మిమ్మల్ని మా కన్నీటి సంద్రాల్లో
ముంచాలి.
శీలం అంటే,
శరీరంపై రక్కే
గాయాల పొన్పు కాదు,
మనసులో విరబూసే
మల్లెపూల వాసన.

**–బాలాజీ పోతుల**
**8179283830**

## ఫన్ చెక్




నారి

సూర్య బుడత

బాలల కథ



# రాముడు మరియు రావణుడి కథ



రావణుడు రాక్షస రాజు  సాధారణ జీవి కాదు. అతను అపారమైన శక్తి, సన్యాసం మరియు ఆశయం కలిగిన వ్యక్తి. తపస్సు పట్ల అతని భక్తి అసమానమైనది – ఒక వేలుపై నిలబడి, సూర్యుడిని చూస్తూ, దైవిక అనుగ్రహం కోసం ప్రతి వెయ్యి సంవత్సరాలకు తన పది తలలలో ఒకదాన్ని త్యాగం చేశాడు. తొమ్మిది తలలు త్యాగం చేయబడిన తర్వాత, అతని తపస్సు యొక్క వేడి మూడు ప్రపంచాలను కదిలించింది, బ్రహ్మ తన ముందు కనిపించమని బలవంతం చేసింది. రావణుడు తన ఆధిపత్యంపై నమ్మకంతో, తనను దాదాపు అజేయుడిని చేసే వరం కోరాడు – మానవులను మాత్రమే అతని పరిశీలన నుండి మినహాయించాడు.

తన కొత్త శక్తితో, అతను మూడు ప్రపంచాలను దాటాడు, తన ఆధిపత్యాన్ని నిరూపించుకున్నాడు. అతను కైలాస పర్వతాన్ని ఎత్తాడు, శివుని ఆశీర్వాదాలను పొందాడు. అతను స్వర్గపు జీవులను సవాలు చేశాడు – కుబేరుడు మరియు ఇంద్రుడిని ఓడించాడు, అయినప్పటికీ వాలి, కార్తవీర్యుడు అర్జునుడు మరియు కపిలుడి చేతుల్లో ఓటమిని చవిచూశాడు. అతను లంకను జయించి దానిని ప్రకాశంతో పరిపాలించాడు, కానీ అతని అదుపులేని ఆశయం అతన్ని దారి తప్పించింది. అతను స్త్రీలను అపవిత్రం చేశాడు, దేవతలను బంధించాడు మరియు అతని నిరంకుశత్వంలో ఆనందించాడు. అయినప్పటికీ, అతనికి ఒక విషయం తెలియదు – రాముడు అనే మర్త్యుడు.

రాముడు సంకల్ప పురుషుడుబీ దేవుడిగా జన్మించలేదుబీ అతను భూమిపై మనిషిగా నడిచాడు. క్రమశిక్షణ మరియు ధర్మంతో పెరిగిన అతను సీతను వివాహం చేసుకున్నాడు మరియు తరువాత బహిష్కరణను స్వీకరించాడు, ధర్మానికి అనుకూలంగా సింహాసనాన్ని తిరస్కరించాడు. అడవులలో, అతను సరళ జీవితాన్ని గడిపాడు – మూలాల నుండి బయటపడటం, ఋషులను గౌరవించడం మరియు అనవసరమైన ఘర్షణలను నివారించడం. సీతను హాని చేయడానికి ధైర్యం చేసిన విరాధ అనే ఒకే ఒక రాక్షసుడిని అతను చంపాడు. శూర్పణఖ వచ్చే వరకు అతని జీవితం రావణుడికి తాకబడలేదు.

రావణుడి సోదరి శూర్పణఖ రాముడిని కోరుకుంది మరియు తిరస్కరించబడినప్పుడు కోపంగా ఉంది. లక్ష్మణుడు తన కోపంతో ఆమెను ఛిద్రం చేశాడు,  ఈ సంఘటన  ఇది గొప్ప యుద్ధానికి దారితీసింది. ప్రతీకారం తీర్చుకోవాలని, శూర్పణఖ దండకారణ్యంలో ఆమె సోదరుడు మరియు శక్తివంతమైన పాలకుడైన ఖరుని వద్దకు వెళ్ళాడు. ఖరుడు రాముడిని శిక్షించడానికి పద్నాలుగు మంది రాక్షసులను పంపినప్పుడు, వారు అప్రయత్నంగా చంపబడ్డారు. అవమానం మరియు కోపంతో, ఖరుడు తన పూర్తి సైన్యాన్ని – పద్నాలుగు వేల మంది యోధులను – ఇద్దరు ఒంటరి వ్యక్తులపై దాడి చేయడానికి సేకరించాడు.

రాక్షస సైన్యం సమీపించగానే, సీతను సురక్షితంగా తీసుకెళ్లమని రాముడు లక్ష్మణుని ఆదేశించాడు. ఒంటరిగా, అతను భయంకరమైన సైన్యం ముందు నిలబడ్డాడు. పద్నాలుగు వేల మంది భారీ ఆయుధాలు కలిగిన యోధులు, ఈటెలు, గదలు, కత్తులు మరియు విల్లులు ధరించి, రాబోయే తుఫానులా అతని చుట్టూ నిలిచారు. వారి కవాతులో భూమి కంపించింది, రక్తదాహం యొక్క వాసనతో దట్టమైన గాలి. తన విల్లు మరియు బాణాల వంపుతో మాత్రమే ఆయుధాలు ధరించిన రాముడు వారిని భయం లేకుండా ఎదుర్కొన్నాడు. యుద్ధం ప్రారంభమైంది. రాముడిపై బాణాలు వర్షం కురిపించాయి, కానీ అతని చేతులు మెరుపులా కదిలాయి – వరుసగా బాణాలు లాగడం, కొట్టడం మరియు విడుదల చేయడం. ఈటెలు మరియు గొడ్డలి అతని వైపు ఎగిరిపోయాయి, కానీ అతని బాణాలు వాటిని మధ్యలో అడ్డుకున్నాయి. రాక్షసుల తరంగాలు దూసుకుపోయాయి, అయినప్పటికీ ప్రతి ఒక్కటి వేగంగా మరియు ప్రాణాంతకమైన ఖచ్చితత్వంతో ఎదుర్కొన్నాయి. అతను విశ్రాంతి, సంకోచం  లేకుండా, కాల్పులు జరిపాడు. యుద్ధభూమి రక్త నదిగా మారింది, ఒకదానిపై ఒకటి శవాలు పేరుకుపోయాయి. రాముడి విల్లు తీగ ఎప్పుడూ సడలలేదు, అతని బాణాలు ఎప్పుడూ తప్పలేదు. రక్తస్రావం అయినప్పటికీ, అతను తడబడలేదు. అతని విల్లు విరిగినప్పుడు, అతను మరొకదాన్ని తీసుకున్నారు, దృఢ సంకల్పంతో.

చివరి రాక్షసుడు పడిపోయినప్పుడు, ఖరుడు మాత్రమే మిగిలిపోయాడు. కోపంతో మరియు నిరాశతో, ఖరుడు తన బలాన్ని అంతా కూడగట్టుకుని చివరి దాడిని ప్రారంభించాడు. కానీ అలసట తో నిరుత్సాహపడని రాముడు, అచంచలమైన సంకల్పంతో అతన్ని ఎదుర్కొన్నాడు. యుద్ధం మళ్ళీ చెలరేగింది, కానీ చివరికి, ఖరు డు  కూడా పతనమయ్యాడు.

యుద్ధం ముగిసింది. పద్నాలుగు వేల మంది రాక్షసులు చనిపోయారు, మరియు రాముడు విజయం సాధించాడు – అతను దైవికమైనవాడు కాబట్టి కాదు, అతను దృఢ నిశ్చయంతో ఉన్నాడు కాబట్టి. అతని సంకల్ప శక్తి, అతని క్రమశిక్షణ మరియు అతని కళపై అతని పాండిత్యం అతన్ని విజయానికి నడిపించాయి. అదే సంకల్పం తరువాత అతన్ని లంకకు నడిపించింది, అక్కడ అతను అసాధ్యమైనదాన్ని సాధిస్తాడు – బలవంతుడైన రావణుడిని ఓడించడం.

ఇది దృఢ సంకల్పం యొక్క శక్తి. ఇది సంపూర్ణ సంకల్పం ద్వారా అసాధ్యమైనదాన్ని సాధించిన వ్యక్తి కథ.

–మండా వెంకట అప్పారావు
( 9347589272)












## సరికొత్త సీరియల్

# చాకిరేవు



(గతవారం తరువాయి).

వరలక్ష్మి గుండెపోటుతో మరణించిందని పుకారు పుట్టించాడు. ప్రజలు నిజమని నమ్మారు, నమ్మేలా చేశాడు. చిన్నకోటయ్య తల్లి లేని అనాథ అయ్యాడు. పెద్దల తప్పులకు పిల్లలు శిక్షలు అనుభవించాల్సి రావడం అత్యంత బాధాకరం.

***

భార్యను చంపిన తర్వాత మరో పెళ్లి చేసుకోవాలని పెద్దకోటయ్య చాలా ప్రయత్నించాడు. డబ్బుంటే ఎన్ని పెళ్లిలైనా చేసుకోవచ్చు అనుకున్నాడు కానీ పెద్దకోటయ్యను పెళ్లి చేసుకోవడానికి ఎవరూ సిద్ధపడలేదు.

వరలక్ష్మిని పనిమనిషిగా చూశాడు కానీ తనను చంపిన తర్వాత అసలు విషయం తెలుసుకున్నాడు. ప్రతి చిన్న పనికి భార్య మీద ఆధారపడ్డానని, భార్య లేకుండా లేవడం, కూర్చోవడం కూడా కష్టమేనని అర్థమయ్యింది. ఆవేశంలో, కోపంలో వరలక్ష్మిని చంపి తప్పు చేశానని బాధపడ్డాడు. చిన్నకోటయ్యకు తల్లిని దూరం చేయడాన్ని తట్టుకోలేకపోయాడు. అంగడి సరిగా జరగలేదు, ఇంట్లో ఒంటరిగా ఉండలేకపోయాడు.

పల్లెలో ఎవరూ తనతో మాట్లాడలేదు, దాంతో పులివెందులకు వెళ్లి వ్యాపారం చేసుకోవాలని నిర్ణయించుకున్నాడు. అదే విషయాన్ని కొండారెడ్డికి చెప్పాడు. కొండారెడ్డి వద్దని ఎంత వారించినా వినలేదు. పెద్దకోటయ్య వేములను వదిలి వెళ్లిపోయాడు. పల్లెలో ఉన్న ఇంటిని కొండారెడ్డికే అమ్మేశాడు. చాలా తక్కువ డబ్బుకే కొండారెడ్డి ఇల్లు కొన్నాడు. పూల అంగళ్ళ నుండి శ్రీరామ హాల్ వెళ్లే రోడ్డుకు కుడి వైపు వరలక్ష్మి చిల్లర అంగడిని పెట్టుకున్నాడు. ఆ విధంగా కోటయ్య అంగడి వరలక్ష్మి అంగడిగా మారింది.

తాగడం, వెంకట్ రెడ్డి ఇంటికి వెళ్లి వేశ్యలతో గడపడం ఎక్కువైంది. ఎంత తాగినా ఎక్కేది కాదు, ఎవరితో కలిసినా ప్రేమగా పలకరింపు లేదు. వేములలో మాదిరిగా పెద్దకోటయ్య అంటే ఎవరూ భయపడరు, భయపడాల్సిన అవసరం ఏముంది?

పల్లెలో లాగా ఎక్కువ ధరలకు సరుకు అమ్మడానికి వీళ్ళేదు, అయినా అంగడి బాగా జరుగుతోంది. చిన్నకోటయ్య చదువు మానేశాడు, తండ్రితో పాటు అంగడి చూసుకోడానికే మొగ్గు చూపాడు. పెద్ద కోటయ్యకు కూడా అదే ఇష్టం. చిన్నకోటయ్య అంగడిని బాగా అభివృద్ధి చేసుకున్నాడు.

పెద్దకోటయ్య వేములను వదిలి వెళ్లిపోవడంతో కొండారెడ్డికి కుడి భుజం తెగిపోయినట్టు అనిపించింది. అప్పుడప్పుడు పెద్దకోటయ్య దగ్గరికి వెళ్లేవాడు. ఇద్దరూ కలిసి తాగడం, వేశ్య కొంపలకు వెళ్లడం మాత్రం ఆపలేదు.

పెద్దకోటయ్య తాగడం, వేశ్య కొంపలకు వెళ్లడం చిన్నకోటయ్యకు నచ్చలేదు. పెద్దకోటయ్యను అరిచాడు, తిట్టాడు, సంపాదించింది మొత్తం తాగుడుకు, తప్పుడు పనులు చేయడానికే అయిపో చేస్తున్నావని మందలించాడు. పెద్దకోటయ్య అవేవి పట్టించుకోలేదు.

పెద్దకోటయ్య వేములలో అంగడి ఎత్తేయడం వల్ల చాలామందికి సరుకుల ఇబ్బంది కలిగింది. ప్రతి చిన్నదానికి పక్క పల్లెకో, పులివెందులకో వెళ్లడం ఇబ్బందిగా అనిపించింది. చిన్న చిన్న అంగళ్లు రెండు ఉన్నప్పటికీ పెద్దకోటయ్య అంగట్లో ప్రతి వస్తువు దొరికేది. పెద్ద కోటయ్య ఇచ్చిన పది వేల రూపాయల డబ్బుతో గంగులుకు అంగడి పెట్టించాలని గంగ నిర్ణయించుకుంది.

మిట్ట మీదున్న ఒక ఇంటిని అద్దెకు తీసుకొని అందులో అంగడి పెట్టడానికి ఏర్పాట్లు చేసింది. గంగ అంగడి పెట్టడం కొండారెడ్డి, ఇతర అగ్రకులాల వాళ్లకు నచ్చలేదు. అంగడి పెట్టద్దని చెప్పలేకపోయారు. గంగులు దగ్గర సరుకులు కొనకూడదని తీర్మానం చేసుకున్నారు. దళిత బహుజనులు, మరికొంతమంది గంగులు దగ్గరే సరుకులు తీసుకున్నారు.

పంటలు పండించేది, పంటకు కావాల్సిన సామాగ్రిని సమకూర్చేది తక్కువ కులస్తులు అయినప్పుడు అదే పంటను ఎందుకు అమ్మకూడదు? వ్యాపారం ఎందుకు చేయకూడదు? కార్మికులుగా మాత్రమే ఉండిపోతే ఎలా? వ్యాపారం కూడా చేయాలి. అలా చేస్తేనే ఆర్థికంగా మెరుగుపడతామని గంగ భావించింది.

నారాయణను పులివెందుల చర్చీ బడిలో చేర్పించడానికి నిర్ణయించుకుంది. అదే విషయాన్ని గంగులు, అచ్చుక్కలకు చెప్పింది.

'మనకెందుకు చదువన్నాడు గంగులు'

'చదువుకుంటే బట్టలు ఉతకడమే కాకుండా ఉద్యోగం చేయవచ్చు, మనలాగా వాళ్ల జీవితాలు ఉండకూడదు, బాగా చదువుకొని ఉన్నత జీవితాన్ని గడపాలన్న తన కలను గంగులుకు చెప్పింది.'

గంగ చెప్పిన దాంట్లో నిజం ఉందని గంగులు గ్రహించాడు. నిజానికి ఇంట్లో గంగే పెద్దదిక్కు అయ్యింది. గంగ ఏం చెప్తే అది చేయడం మిగిలినవాళ్ల పనిగా మారింది.

@@@

సుబ్బక్కకు పిచ్చి ముదిరింది, పాపులమ్మ తప్ప మరేమీ గుర్తు లేవు. తినమంటే తినదు, ఎప్పుడూ పిచ్చి పిచ్చిగా పల్లె మొత్తం తిరిగేది. పులివెందుల పెద్దాసుపత్రిలో గంగ వైద్యం చేయిస్తోంది కనుక ఎవరినీ కొట్టడం, తిట్టడం చేయలేదు కానీ మత్తుగా ఉంటూ ఎక్కడపడితే అక్కడే పడిపోయేది.

ఎక్కడికీ వెళ్లకుండా గుడిసెలోనే చేతులు, కాళ్లు కట్టేసినా ఎవరూ లేని సమయంలో పారిపోయేది. బయట తిరిగే క్రమంలో తాగడం అలవాటయ్యింది. ఇంట్లో డబ్బు దొంగలించి మందు తాగడానికి వెళ్ళిపోయేది.

పల్లెలో అయితే తాగి ఎక్కడైనా పడి చనిపోతుందేమోనని పులివెందుల పెద్దాసుపత్రిలో సుబ్బక్కను గంగ చేర్పించింది. రెండు రోజులకు ఒకసారి పులివెందులకు వెళ్లి సుబ్బక్కను, నారాయణను చూసుకొని పల్లెకు చేరుకునేది. ఆసుపత్రిలో పరిచయమైన రాజాతో గంగ పులివెందుల మొత్తం తిరిగేది. రాణీతోపు, లయోలా గుట్ట, రంగనాయకుల గుడి వైపు వెళ్లడం, ముచ్చట్లు పెట్టడం పరిపాటి అయ్యింది. రాజాతో మంచి స్నేహం ఏర్పడింది, స్నేహం కాస్త ప్రేమగా మారింది.

గంగ తన గురించి, తన కుటుంబం గురించి రాజాకు వివరంగా చెప్పింది. రాజా ఎప్పుడూ తన కుటుంబం గురించి గంగకు చెప్పలేదు. రాజా, గంగ పులివెందులలో తిరగడం పెద్దకోటయ్య చూశాడు. ఆ విషయం కొండారెడ్డికి చెప్పాడు. దాంతో రాజా ఎవరని కొండారెడ్డి ఆరాదీశాడు.

రాజా వాళ్లు మంగలోల్లు, రాజా తండ్రికి పులివెందులలో నాలుగైదు మంగలి బొంకులు ఉన్నాయి. రాజా కూడా మంగలి పని చేస్తాడు. అనసూయమ్మ భర్త పేరు బ్యాండు కృష్ణమూర్తి, పులివెందులలో గొప్ప పేరుంది. పులివెందులలో ఉన్న రంగనాయకుల, శివాలయ, వెంకటేశ్వర గుడుల్లో బ్యాండు కృష్ణమూర్తి లేకుండా ఏ కార్యక్రమం జరగదు. బ్యాండు కృష్ణమూర్తి సన్నాయిని బాగా ఊదుతాడు. మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకున్నాడు, బట్టల వ్యాపారం చేస్తూ విపరీతంగా సంపాదించాడు.

రాజా బ్యాండు కృష్ణమూర్తి, అనసూయమ్మల పెద్ద మనవడు. రాజా తండ్రి బ్యాండు కృష్ణమూర్తిలానే సన్నాయి ఊదుతాడు, మంగలి అంగళ్లు నడుపుతాడు. తండ్రి మరణించిన తర్వాత ఆస్తులను పంచుకున్నారు కానీ తల్లిని సరిగా చూసుకోవడం లేదు.

రాజాకు అనసూయమ్మ అంటే ఇష్టం, అందుకే నాన్నమ్మను ఆసుపత్రిలో చేర్పించాడు. ప్రస్తుతం అనసూయమ్మ కూడా పులివెందుల సత్రంలో ఉంటోంది. అదే సత్రంలో వరలక్ష్మి తల్లి కూడా ఉంది.

రాజా, గంగ తిరుగుతున్న సంగతి రాజా తండ్రికి చెప్పాలని కొండారెడ్డి నిర్ణయించుకున్నాడు. ఆ విధంగా పల్లెలో గంగ మానం, పరువు తీయాలని ఆశపడ్డాడు. అనుకున్నదే తడువుగా పులివెందులకు వెళ్లినప్పుడు రాజా తండ్రిని వెంకట్ రెడ్డి ఇంటికి పిలుచుకొని రమ్మని పనివాళ్లతో కబురు పంపాడు. వెంకట్ రెడ్డికి పులివెందులలో బాగా పేరు ప్రఖ్యాతలు ఉన్నాయి కాబట్టి రాజా తండ్రి వెంటనే వెళ్లాడు. 'మీ లాంటి వాళ్లు నన్ను పిలవడం ఏమిటని' రాజా తండ్రి ఆశ్చర్యంగా అడిగాడు.

'నువ్వు మాకొక సహాయం చేయాలి' వెంకట్ రెడ్డి సిగరెట్ వెలిగించాడు.

'ఏమిటో చెప్పండి? నాకు చేతనైంది చేస్తానన్నాడు.'

'నీ కొడుకు రాజా.. గంగ అనే మా పల్లె అమ్మాయిని ప్రేమిస్తున్నాడు. అది తక్కువజాతి పిల్ల, దాని తల్లి వ్యభిచారం చేసేది. నీకు పులివెందులలో మంచి పేరు ఉంది. అలాంటి దాన్ని కోడలిగా ఎలా తెచ్చుకుంటావు?' కొండారెడ్డి తన పన్నాగాన్ని అమలుపరిచాడు.

విషయం తెలియగానే రాజా తండ్రి ఉడికిపోయాడు, కొడుకు మీద పట్టరాని కోపం వచ్చింది. వ్యాపారం చూసుకోకుండా ఇలాంటి పనికిమాలిన పనులు చేస్తున్నాడా అని పళ్ళు కొరికాడు.

'నీ కొడుకు దానికి మాయమాటలు చెప్పి ఇక్కడికి తీసుకువచ్చేలా నువ్వు ఒప్పించాలి. అలా చేస్తే ఈ డబ్బు నీ సొంతమని' కొండారెడ్డి.. రాజా తండ్రి ముందు నోట్లకట్ట పెట్టాడు. నోట్లకట్టను తీసుకొని మీ పని అయిపోయినట్టేనని రాజా తండ్రి వెళ్లిపోయాడు.

@@@

గంగ, రాజా రాణితోపు కింద వైపున ఉన్న గరండాల వంక వైపు వెళ్లారు. అక్కడ పెద్దగా మనుషులు ఉండరు. అక్కడైతే ఏకాంతంగా మనసు విప్పి మాట్లాడుకోవచ్చని అప్పుడప్పుడు వెళ్లడం అలవాటయ్యింది.

గంగ, రాజా ఒకరిని ఒకరు ప్రేమించుకుంటున్నట్లు చెప్పుకోలేదు కానీ వారు ప్రేమలో ఉన్నారని వారిద్దరికి తెలుసు. రాజా మాటలను గంగ నమ్మింది, అందుకే రాజా ఎక్కడికి పిలుచుకుపోయినా వెళ్లింది. రాణితోపు వంక నీటిలో మునిగారు, ప్రేమలో మునిగినట్లే. పంట పొలాల్లో సేదతీరారు, ప్రేమలో సేదతీరినట్లే.

'మనం పెళ్లి చేసుకుందామా?' రాజా ప్రేమగా అడిగాడు.

'అప్పుడేనా? నా కుటుంబ పరిస్థితులు బాగుపడేవరకు పెళ్లి చేసుకోవడం కుదరదు'

'ఇద్దరం కలిసి నారాయణ, గౌరీని చూసుకుందాంలే' భరోసా ఇచ్చాడు.

గంగకు త్వరగా పెళ్లి చేసుకోవడం ఇష్టం లేదు. నారాయణ, గౌరీలను బాగా చదివించాలి, మంచి ప్రయోజకులను చేయాలి. పెళ్లి చేసుకుంటే అవి చేయగలనో లేదోనని అభద్రత, భయం.

'మరో రెండేళ్ల వరకు కుదరదు, ఆ తర్వాత గంగులు చిన్నాన్నకు చెప్పాలి, నువ్వు కూడా అమ్మా నాన్నను ఒప్పించాలి' తడిసిపోయిన బట్టలను ఆరేసుకుంటూ.

తన తల్లిదండ్రులు ఒప్పుకోరని రాజాకు తెలుసు. 'గంగ నడుము పట్టుకొని దగ్గరికి లాగాడు, ముద్దు పెట్టే ప్రయత్నం చేస్తూ ఇంకెన్ని రోజులు ఆగమంటావు?'

పెళ్లి జరిగే వరకు అంటూ రాజా ఉడుము పట్టు నుండి తప్పించుకొని పరిగెత్తింది. రాజా, గంగ ప్రేమ పక్షుల్లా పులివెందుల చుట్టుపక్కల ప్రదేశాలు తిరిగేవారు.

@@@

రాజా ఆలస్యంగా ఇంటికి వెళ్లడంతో ఎక్కడికి వెళ్ళావని తండ్రి నిలదీశాడు. స్నేహితులతో బయటకు వెళ్లానని తండ్రికి అబద్ధం చెప్పాడు.

'నువ్వు ఎక్కడికి వెళ్తున్నావో, ఎవరితో తిరుగుతున్నావో తెలియనంత అమాయకుడిని కాదు. ఆ అమ్మాయి మంచిది కాదు, పైగా తక్కువ కులం దాంతో నీకేం పని? వాళ్ల అమ్మ ఒక వేశ్య అని నీకు తెలుసా?' రగిలిపోయాడు.

'వాళ్ల అమ్మ గురించి నీచంగా మాట్లాడకండి. గంగ అన్నీ చెప్పింది, నేను పెళ్లి చేసుకుంటే గంగనే చేసుకుంటానని తెగేసి చెప్పాడు.'

'తక్కువ జాతిది నా ఇంట్లో అడుగు పెట్టడానికి వీళ్ళేదు, కావాలంటే వాడుకొని వదిలేయ్.'

'నేను అటువంటి వాడిని కాదు, నువ్వు ఒప్పుకున్నా ఒప్పుకోకపోయినా గంగతోనే నా పెళ్లి.'

'అది నీకు దక్కదు, దాని మీద పెద్ద పెద్ద వాళ్ల కళ్ళు పడ్డాయి.'

'మమ్మల్ని వేరు చేయడం ఎవరితరం కాదు.'

'దాన్ని పెళ్లి చేసుకుంటే ఆస్తిలో చిల్లిగవ్వ కూడా ఇవ్వను, కొడుకుగా నువ్వు నా దృష్టిలో చనిపోయినవాడివి అవుతావు.'

'నీ ఆస్తి నాకవసరం లేదు, ఆస్తి లేకుండా బతకగలను' ధైర్యంగా, నమ్మకంగా. కొడుకు మాట వినేలా లేడని అర్థమయ్యింది. గంగ, రాజాను ఎలాగైనా విడగొట్టాలనుకున్నాడు.

***

రాజా, గంగ వెంకటాపురం పొలాల వైపు వెళ్లారు. పులివెందుల నుండి వెంకటాపురం వెళ్లే దారిలో రేగిపండ్ల చెట్లు ఎక్కువగా ఉన్నాయి. రేగిపండ్లను తెంపుకోడానికని వెళ్లారు. రాజా కావాలనే గంగను అటువైపు తీసుకెళ్లాడు. తనకు, తండ్రికి మధ్య జరిగిన విషయాలను గంగకు పూసగుచ్చినట్టు వివరించాడు.

'మన గురించి నాన్నకు తెలిసే అవకాశమే లేదు. పైగా మీ అమ్మ గురించి, పల్లెలో జరిగిన సంఘటనల గురించి కూడా వివరంగా చెప్పాడు. అవన్నీ ఎవరో నాన్నకు చెప్పినట్టు ఉన్నారు. మన పెళ్లికి ఇంట్లో ఒప్పుకోరు, ఎక్కడికైనా వెళ్లిపోయి పెళ్లి చేసుకుందామన్నాడు.'

'ఏం మాట్లాడుతున్నావు రాజా? అందరినీ ఒప్పించి పెళ్లి చేసుకుందాం, నేనలా రాలేను. నాకు తమ్ముడు, చెల్లి ఉన్నారు. వాళ్లకు నేనే దిక్కు, నేను నీతో వచ్చేస్తే వాళ్లను చూసుకునేది ఎవరు?'

'నువ్వలా అంటే ఎలా? మా నాన్నకు విషయం తెలిసింది కనుక నిన్ను, నీ కుటుంబాన్ని ఏమైనా చేసే అవకాశం ఉంది. వేములకు వచ్చి గొడవ పడితే?'

'గొడవ పడితే ఏమౌతుంది? నువ్వు, నేను ప్రేమించుకున్నామని చెప్దాం.'

'అవన్నీ జరుగుతాయని అనుకుంటున్నావా? పెద్దల ఇష్టప్రకారం మన పెళ్లి జరగదు.'

'ఎందుకు?' బాధగా రాజా వైపు చూసింది.

'ఎందుకంటే నీ కులం వేరు, నా కులం వేరు. పైగా మీ అమ్మ గురించి పల్లెలో ఏదేదో అనుకుంటున్నారు

(మిగతా వచ్చేవారం)

జాని తక్కెడశిల
7259511956





# ఇంద్రవల్లి కొండల్లో కదిలిన దండు

## గిరిజనుల ప్రాధాన్యమైన పర్వదినాలు - భక్తగణంతో కళకళలాడుతున్న నాగోబా జాతర

**ఆదివాసులు మిగిలిన కొద్దిపాటి మూలవాసి సమూహాల గుర్తులు ... ఆదునిక సమాజం హైందవం పేరుతో వారి ఆహారానికి,ఆహార్యానికి దూరం చేస్తోంది.. ఆదిలాబాద్ జిల్లాలోని అడవుల్లో గోండు గిరిజనుల్లోని మెస్రం వంశస్థులు జరిపే అతిపెద్ద గిరిజన జాతర నాగోబా జాతర....ఈ జాతర వారి జివితానికి సంబందించింది...చెట్టుకోకరు గుట్టకోకరు నివసించే గోండులు , కోలామ్ లు , పరదాన్ లు అనే గిరిపుత్రులు ఈ జాతరతో కలుస్తారు...తమ బందువులను కలవడమే కాదు కోత్త బందాలకు నాంది ఈ నాగోబా జాతర...**

వారం పది రోజుల పాటు జాతర కోసం ఎడ్ల బండ్ల పై , కాలి నడక న ఇంద్రవెల్లి మండలంలోని కెస్లాపుర్ కు తరలివస్తారు... దారిలో ఎంతో నిష్టగా క్రమశిక్షణతో ప్రకృతితో మమేకమవుతునే నాగోబా చెంతకు చెరుతారు.. నాగోబా జాతరలో ప్రధానంగా జంతువుల బలి ఇచ్చి తర్వాత వాటితో పండుగను ఆస్వాదించడం గిరిజనులు ఆనవాయితి...కాని ఇప్పుడు ప్రభుత్వాలు అదికారిక జాతరగా జరపడం జంతు బలులు నిషేదించడం అంతా జరిగిపోయింది...జాతరను ఎన్నో సంవత్సరాలుగా చేస్తు వస్తున్న అడవిబిడ్డలకు రాను రాను తమ ఆచారలను పద్దతులు ఎవరో గుంజుకుంటున్నారనే బావన కలుగుతుంది...ముందు నాగోబా జాతర అంటే గిరిజనులది మాత్రేమే కాని ఇప్పుడు మైదాన ప్రజలు వస్తుండడంతో వీరి సాంప్రదాయాలు పోయి వారి ఆదునిక పోకడలు పెరిగి పోతున్నాయ్...ఇదే మాట నలభై యెండ్ల కింద నాగోబాను సందర్శించిన హైమన్ డార్ప్ తన పరిశోధనా పుస్తకాల్లో రాశారు....



ప్రతియేట తమదైన పండగను తమకు కాకుండా చెస్తున్నారనే కోపాన్ని పంటి కింద అనుచుకుంటున్నారు గిరిజనులు... పాత తరానికి చెందిన సాంప్రదాయ గోండు పెద్దలు ఎక్కడికో పరాయిదేశానికి వచ్చామన్న భావనతో ఉన్నారు...గోండులకోసం గోండుల చేత జరుపుకునే స్వంత ఉత్సవంలో ఇప్పుడు పూర్తిగా బయటివాల్లమైపోతున్నామనే బాదపడుతున్నారు... సురుజి మహరాజ్ సంస్కరణోద్యమం పేరుతో పూర్తిగా హైందవికరించబడ్డామని మరికోందరు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు....

ట్రైబ్స్ అఫ్ ఇండియా ...ద స్ట్రగుల్ సర్ వైవల్ అనే పుస్తకంలో హైమన్ డార్ఫ్ గోండుల స్థితిగతులపై నాగోబా జాతర పై పరిశోదించి రాసిన వ్యాసాలలో అప్పటి పరిస్థితి వివరించారు... .... పూర్తిగా మెస్రం వంశస్థులదే అయిన నాగోబా ఆలయం... 1977 లో కేస్లాపుర్ లోని నాగోబా దేవాలయ కమిటి లో మర్సకోల కాశిరాం ( అధ్యక్షుడు) ఉన్న సమయంలో దేవాదాయ శాఖ సిబ్బంది కోశాదికారిగా ఉండేవారు...ఆ సమయంలోనే పూర్తిగా మెస్రం వంశస్థులు పట్టు కోల్పోయి.. గోండులకు హిందువులకు కలిపి ఒకే దేవాలయంగా మార్చేసారు...ఈ ఆలయాన్ని గణ పూజారి మెస్రం నాగు వ్యతిరేఖించాడు...మన సంప్రాదాయలన్ని పోయి హైందవ సాంప్రదాయంలో మనం మగ్గిపోవాల్సి వస్తుందని తన జాతికి అధికారులకు వివరించాడు..కాని ఆయనను పట్టించుకోలేదు...చివరకు ఆయన భయాలన్ని నిజమయ్యాయి.... పై మాటలు మనవ పరిణామ శాస్త్రవెత్త హైమన్ డార్ఫ తన పుస్తకం లో రాసుకున్నారు....

అప్పుడే అట్లా ఉంటే ఇప్పటి పరిస్థితులు మరింత దారుణంగా తయారయ్యాయి..''మేం జంతుబలులు చేసేది యజ్ఞ యాగాదుల్లో దహనం చేయడానికి కాదు...మేం ఆహారంగా తినే జంతువులనే దేవుని మందు కోస్తాం'' అని ..దాని ద్వారా తమ దేవుల్లకు తమ ఆహారాన్ని నైవేద్యంగా ఇస్తామని గిరిజనులు అంటున్నారు..... ప్రతిరోజు నగరాల్లో, టౌన్ లలో మటన్ షాప్ లు చికెన్ షాప్ లలో జంతువులును చంపడాన్ని జంతుబలులుగా చూడని వారు తమ ఆహారాన్ని మాత్రమే జంతుబలులుగా ఎందుకు చూస్తారని మండిపడుతున్నారు.... మా సాంప్రదాయలని మాకు వదిలేయాలని హైందవికరించి మా హక్కులను హరించవద్దని గిరిదనులు డిమాండ్ చెస్తున్నారు...

సంవత్సరానికోసారి కలుసుకునే బందువులంతా సంతోషంగా ఉండే పండుగను మాకే వదిలేయాలని కోరుతున్నారు...... గోండులకే పరిమితమైన వారి ఆచారాలలో ఇతరుల పెత్తనం పెరిగి పోవడంతో చేసేదేం లేక గుడి వెనక దూరంగా ఓ చిన్న గుడిసెలో తమ పెంపుడు కోళ్లు , మెకలను బలి ఇస్తు తింటున్నారు...గుడి ముందు మాత్రం హిందు సాంప్రదాయలను పాటిస్తు తమకు అంతకు మందెన్నడు తెలియని కోబ్బరికాయలు కోట్టే సంస్కృతిని అలవాటు చెసుకున్నారు....

(మిగతా 8వ పేజీలో)

( 7వ పేజీ తరువాయి)



**నాగోబా జాతర నేపథ్యం**

క్రీ.శ 740 కెస్లాపూర్ గ్రామ గిరిజనుడు పడియేరు శేషసాయి నాగభక్తుడు. నాగదేవతను దర్శించుకునేందుకు నాగలోకానికి వెళ్లాడు. అక్కడ ద్వార పాలకులు అడ్డగించి నాగరాజు లేదని చెప్పడంతో శేషతల్పం తాకి వెనుదిరుగుతాడు.

లోక సందర్శన ముగించుకుని చేరుకున్న ఆ నాగరాజు, శేషతల్పాన్ని మానవుడు తాకిన విషయం తెలుసుకుని ఆగ్రహిస్తాడు. శేషసాయిని అంతంమొందించాలని భావించి, భూలోకం వైపు వస్తాడు. ఇది తెలిసిన శేషసాయి ప్రాణభీతితో కాలజ్ఞాన పురోహితుడు ప్రధాన్ పడమార్ దగ్గరకు వెళ్తాడు. నాగరాజును శాంతింపజేసే మార్గాన్ని తెలుసుకుంటాడు. ఏడు కడవల ఆవుపాలు, పెరుగు, నెయ్యి, తేనె, బెల్లం, పెసరపప్పు తదితర ఏడు రకాలతో నైవేద్యంగా సమర్పిస్తాడు. హస్తినమడుగు నుంచి పవిత్ర జలాలను 125 గ్రామాల మీదుగా తెచ్చి నాగరాజును అభిషేకిస్తాడు. దీంతో ఆ నాగరాజు కెస్లాపూర్ వద్ద ఉన్న పుట్టలోకి వెళ్లి నివాసమేర్పరుచుకుంటాడు. అప్పటి నుంచి ఏటా పుష్యమాసం అమావాస్య రోజున అర్ధరాత్రి నాగోబాకు మహాపూజలు చేయడం మెస్రం వంశీయుల ఆనవాయితీ అయింది. మెస్రం వంశంలోని 22 తెగలు ఉండగా, ఇందులో మడావి, మర్సుకోల, పుర్క, మెస్రం, వెడ్మ, ఫంద్రా, ఉర్వేత తెగల వారు ఉంటారు. వీరంతా ఏడుగురు దేవతలను కొలుస్తారు.

పుష్యమాసంలో వచ్చే పౌర్ణిమ రోజు మంది మెస్రం వంశీయులు హస్తిన మడుగులోని పవిత్ర గంగాజలాన్ని జారిలో(కళశంలో) తెచ్చేందుకు బయలు దేరుతారు. కాలినడకన 125 గ్రామాల మీదుగా ఆ గంగాజలాన్ని తెచ్చి, అమావాస్య రోజున నాగోబాను అభిషేకించి జాతర ప్రారంభిస్తారు. మర్రి చెట్ల వద్ద ఉన్న మోత్కాకు చెట్టుపై మూడు రోజులు భద్రంగా ఉంచుతారు. గంగాజలానికి వెళ్లే 25 రోజుల ముందు నుంచే నాగోబా పూజల ఏర్పాట్లలో నిమగ్నమవుతారు.

**చొల్లంగి అమావాస్య**

పుష్య మాసంలో ఆఖరు రోజైన అమావాస్యను చొల్లంగి అమావాస్య అంటారు. గోదావరి ఏడు పాయల్లో ఒకటైన తుల్యభాగ తూర్పుగోదావరిలోని చొల్లంగిలో సముద్రంలో కలుస్తుంది. ఈ రోజున అక్కడ స్నానం చేయడంవల్ల విశేష పుణ్యఫలం లభిస్తుందని భక్తుల విశ్వాసం. ఇక్కడ ప్రతిఏటా జరిగే చొల్లంగి తీర్థానికి ఎంతోమంది భక్తులు వచ్చి పవిత్ర స్నానాలు ఆచరించడంతో పాటు పెద్దలకు పిండప్రదానం చేయడం, చొల్లంగిలో వెలసిన స్వామి వారిని అర్చించడం జరుగుతుంది.

**తెప్పతిరునాళ్లు**

పుష్య బహుళ అమావాస్య అయిన ఈ రోజు, సింహాచలం కొండ దిగువ భాగంలో ని అడవివరంలో గల ఉద్యానవనం, పుష్కరణి ప్రాంతాల్లో సింహాచల అప్పన్న కు ప్రత్యేక పూజలతో పాటు తెప్పతిరునాళ్ల వేడుకలను ఘనంగా నిర్వహించడం ఆనవాయితీ.



**నాగోబా జాతర :**

పుష్యమాసంలో వచ్చే అమావాస్యరోజున, గిరిజనులు నాగోబా జాతరను ఎంతో సంబరంగా జరుపుకుంటారు. ఈ రోజు వారి ఆరాధ్య దైవమైన 'నాగోబా' పురివిప్పి నాట్యంచేస్తాడని వారి నమ్మకం. 'నాగోబా' దేవాలయం ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలంలోని కేస్లాపూర్ గ్రామంలో ఉంది. మనరాష్ట్రం నుంచే కాకుండా పక్కరాష్ట్రాలనుంచీ లక్షలాదిమంది గిరిజనులు ఈగ్రామానికి చేరుకుని నాగోబా జాతరలో పాల్గొంటారు. ఈ జాతరకు ఎన్నో వందల ఏళ్ళ చరిత్ర ఉంది.

ఈ జాతరకు 16 రోజుల ముందు అంటే పుష్యమాస పౌర్ణమికి ఒకరోజు ముందు కొంతమంది గిరిజనులు పవిత్ర నాగోబా ఆలయం నుంచి కలశం తీసుకుని గోదావరి జలం తేవటానికి కాలినడకన బయలుదేరి వెళతారు. కేస్లాపూర్కు సుమారు వంద కిలోమీటర్ల దూరంలో ఉన్న జన్నారం మండలం కలమడుకు వరకు నడిచి వెళ్ళి గోదావరి జలం తీసుకు వస్తారు. ఇక్కడ గిరిజనుల పూర్వులు స్నానం చేస్తుండగా నాగదేవత దర్శనమిచ్చాడనే నమ్మకంతో అక్కడి జలాన్ని పవిత్రంగా గిరిజనులు భావిస్తుంటారు. ఇక్కడ సేకరించిన జలంతో నిండిన కలశాన్ని నలభై కిలోమీటర్ల దూరంలోని 'పూసినగూడ' గ్రామానికి లేదా ప్రధాన పూజారి ఉండే నార్నూరు మండలం గుంజాల గ్రామానికి తెచ్చి అక్కడ ఒకరోజు ఉన్న తరువాత కేస్లాపూర్కు 8కిలోమీటర్ల దూరంలోని ఇంద్రవెల్లిలో ఆగి అక్కడ వెలసిన ఇంద్రాదేవిని సామూహికంగా పూజలు జరుపుతారు. అక్కడి నుంచి బయలుదేరి కేస్లాపూర్ చేరి ఆలయానికి కొద్ది దూరంలో ఉన్న మర్రిచెట్టు కింద 4 రాత్రులు, ఒక పాకలో 3 రాత్రులు సామూహిక పూజలు జరిపి కేస్లాపూర్ మందిరానికి వాయిద్యాలతో ఊరేగిస్తూ తెచ్చి ఆలయం వద్ద ఉన్న మర్రిచెట్టుపై పవిత్ర జలకలశం భద్రపరిచి 10కి.మీ. దూరంలోని సిరికొండ చేరుకుంటారు. పుష్య అమావాస్య రోజున కలశం ఉంచిన మర్రిచెట్టు దగ్గర పుట్టను తయారు చేసి ఆలయం ప్రక్కన ఉన్న పూజామందిరం మట్టితో అలికి అమావాస్య అర్ధరాత్రి కలశంలో ఉన్న జలంతో ఆలయంలో ఉన్న నాగ దేవతను అభిషేకిస్తారు. గిరిజన తెగకు చెందిన మెస్రం వంశస్తులు దేశంలో ఏ మారుమూల ఉన్నా తప్పనిసరిగా ఈ జాతరకు హాజరై నాగదేవతను పూజిస్తుంటారు



# ప్రేమ కానుక. (కథ)




ప్రొఫెసర్ సుబ్బారావుకి గుండెలో రాయి పడింది. 'ఏమండీ, మీకు ఏదో గిఫ్ట్ కొరియర్ లో వచ్చింది. సంతకం పెట్టి తీసుకున్నాను. మీరొచ్చాక ఓపెన్ చేద్దురుగానీ' భార్య ఫోన్ తో.

'సందేహం లేదు. ఇది ఖచ్చితంగా కావ్య పంపి ఉంటుంది. నా పనైపోయింది.' అనుకున్నాడు.

'ఏమిటది? నా కెవరు పంపారు?' గొణుక్కొంటున్నట్టు అడిగాడు.

'ఎందుకా ఆత్రం? బాగా ఎదురు చూస్తున్నట్టున్నారు. పెద్ద బాక్సే. అదీ వాలంటైన్స్ డే రోజు' దీర్ఘాలు తీసింది.

ఫోన్ పెట్టేసి వర్క్ లో పడిపోయాడు. పైకి వర్క్ చేస్తున్నట్టు కనబడుతున్నా, మనసంతా కావ్య చుట్టూ తిరుగుతోంది.

సుబ్బారావు నలభై ఏళ్లకే ప్రొఫెసర్ అయిపోయాడు. భార్య, ఇద్దరు పిల్లలు ఇంట్లో ఇదే ప్రపంచం. కాలేజీలో డిపార్ట్ మెంటు, కొలీగ్స్, పిల్లలు, పాఠాలు బయట అదే ప్రపంచం. సెలవు రోజుల్లో ఒక సినిమా. అంతే. మిగతా వేవీ పట్టవు. ఏదేశం ఏ దేశాల తో తన్నుకుంటుందో కాదు కదా పక్కింటి వాళ్లెవరో కూడా తెలీదు. కాలేజీలో పక్క డిపార్ట్ మెంటు కూడా తెలీదు. ఇంటి ప్రపంచం అలాగే ఉన్నా, బయట ప్రపంచం ఠక్కున మారిపోయింది.. తన జూనియర్ గా కావ్య జాయిన్ అయ్యాక.

సంవత్సరం క్రితం కావ్య మొదటి సారిగా డిపార్ట్ మెంటుకి వచ్చింది. చూడగనే ఆకట్టుకునే రూపం. ఈ జనరేషన్ కి అరుదై పోయిన చక్కటి చీరకట్టు. సంస్కారవంతమైన చిరునవ్వు. 'నేను లోనికి రావచ్చా సర్' అన్న పిలుపు తో సుబ్బారావు గుండె లయ తప్పింది.'రండి' అంటూనే కుర్చీ చూపించాడు."నా పేరు కావ్య సర్. మీ డిపార్ట్మెంటులోనే అసిస్టెంటు ప్రొఫెసరుగా జాయిన్ అవుదామని వచ్చాను. కాలేజికి వెళ్తే ముందిక్కడికి వెళ్లి మిమ్మల్ని కలవమన్నారు."

సుబ్బారావు కెందుకో అమితానందం కలిగింది. వీలైనంత గా ఆనంద ప్రకటన చెయ్యకుండా గంభీరం నటిస్తూ చెప్పాడు 'మంచిదమ్మా, స్వాగతం. ఇక్కడ వర్కు మీకు నచ్చుతుంది.'

" థాంక్యూ సర్. ఇంత వరకూ డిసైడ్ కాలేదు కానీ ఇప్పుడు వెంటనే చేరి పోవాలనిపిస్తుంది" ఏ ఉద్దేశ్యంతో అన్నా, అసలు ఏ ఉద్దేశ్యము లేకుండానే అన్నా ఆ మాటలు సుబ్బారావుకి ఎంతో బాగున్నాయి.

ఆ తర్వాత ఆ అమ్మాయి ఎప్పుడు జాయిన్ అవుతుందా అని ఎదురు చూశాడు.

జాయిన్ అయిన రోజు కట్టుకున్న చీరె రంగు, వేసుకున్న గాజుల సైజు, ఏ డిటయిల్స్ మర్చిపోలేదు, భార్య నిన్న ముచ్చట పడి కొనుక్కున్న నగ ఏమిటో మర్చి పోయినా.

అలా అలా కావ్య వృత్తి ధర్మం లో భాగం గా కన్నా, ఎక్కువగా దగ్గరైంది. తను మొదట్లో గిల్టీగా ఫీల్ అయ్యేవాడు.' ఇలాంటి రొమాంటిక్ భావాలు భార్య పై కాకుండా వేరే వారిపై కలుగుతున్నందుకు. అసలు కావ్య ఎందుకు నచ్చింది?

ఎంతో ఎంతో మంది అందమైన అమ్మాయిలతో పరిచయాలు సహజం గానే ఉన్నాయే? కానీ ఈ అమ్మాయితో ఈ భావోద్వేగ అను బంధమేమిటి? ఇద్దరి మధ్యా ఇరవై ఏళ్ల గ్యాప్ కూడా ఉంది కదా!

అర్ధమైంది. ఈ అమ్మాయి కట్టూ, బొట్టూ, పద్దతి అన్నీ భార్య మొదట్లో ఉన్నప్పుడు ఉన్నట్లే ఉన్నాయి. పిల్లలు పుట్టాక భార్య తన శరీరంపై శ్రద్ధ తగ్గించింది. రాను రానూ తన పై శ్రద్ధ కూడా తగ్గింది. లేకపోతే దాదాపూ రోజూ ఇంటి పట్టునే ఉన్న తనను వదిలి, ఎక్కడో హాస్టల్ లో ఉన్న బాబు కోసం ఏడుస్తుందా? తనతో ఉండడమే హాయి అన్న ఫీలింగు మొదట్లో చూపేది. ఇప్పుడో? అలాంటి ఛాయ లే లేవు. ఒక ఇంట్లో ఉన్న ఇద్దరు రూమ్ మేట్స్ లా ఉన్నాం. కాబట్టి ఈ మనసు మాయ లో పడ్డం తప్పే లేదు. సుబ్బారావు సర్ది చెప్పుకున్నాడు.

భార్యకి క్యాడ్ బరీ సిల్క్ చాక్లెట్ ఇవ్వడం అలవాటు.

ఈ సారి మాత్రం కావ్యకి ఇచ్చాడు. ఎవరూ చూడకుండా. దొంగతనంగా.

కావ్య కళ్లింతలు చేసి, షేక్ హ్యాండ్ ఇచ్చి గుస గుస గా చెప్పింది " ధ్యాంక్స్. నాకు ఈ చాక్లెట్ ఇష్టమని మీ కెలా తెలుసు?"

సుబ్బారావు గర్వంగా నవ్వాడు" అందమైన అమ్మాయిలు సిల్కు చాక్లెట్ ఇష్టపడతారని సర్వేలో తేలింది."

"ఫో సుబ్బా" సుబ్బారావు మెలికలు తిరిగిపోయాడు.

ఇద్దరూ ఖాళీ దొరికితే కబుర్లు చెప్పు కుంటున్నారు. లంచ్ కలిసి చేస్తున్నారు. ఫ్యామిలి విషయాలు పంచుకుంటున్నారు. తన కే రంగులు సూట్ అవుతాయో సుబ్బారావు చెప్తే, సుబ్బారావు అలా నెరిసిన జుత్తులో బాగులేదని కావ్య చెప్తోంది.

ఇప్పుడు సుబ్బారావు జుత్తుకి మీసాలకు రంగు వెయ్యకుండా బయటకు రావడం అన్నది అసాధ్యమై పోయింది. ఇంతకు ముందు భార్య పోరినా, గోముగా కోరినా ససేమిరా అనేవాడు. ఇప్పుడు భార్యని బతిమాలి బామాలి నెత్తికి రంగు రుద్దించుకుంటున్నాడు. ఆమెకి ఈ మార్పు నచ్చినా, ఏమిటింత ఛేంజ్ అని ఆశ్చర్యపోతోంది.ఇంత జరుగుతున్నా సుబ్బారావుకి కొంచెం డౌటే. కావ్యతో తన బంధం గురించి. ఒక రోజు అదీ తేలిపోయింది. బీచ్ లో కలిసి నప్పుడు మాట్లాడుతుండగా,అనూహ్యంగా ఒక పెద్ద అల వచ్చింది.తడిపేసింది.అసంకల్పితంగా...

ఒక్క సారిగా, కావ్య తనను వాటేసుకుంది. తర్వాత ఇద్దరూ మామూలై పోయి ఎవరి దారిన వాళ్లు వెళ్లిపోయారు. తర్వాత రోజు డిపార్ట్ మెంటులో ఏమీ జరగనట్టే ఉన్నారు.

****. *****. *****

కావ్య లీవులో ఉంది. ఊరెళ్లింది. పరిచయం అయ్యాక ఇదే మొదటి సారి వాలంటైన్స్ డే రావడం. దగ్గరలో లేదు కదా ఫోన్ చేద్దామనుకున్నాడు సుబ్బారావు. లైన్ కలవ లేదు. ఇలా ఇంటికి గిఫ్టు పంపేస్తుందని ఊహించ లేదు. భార్య, పిల్లల ముందు ఎంబరాసింగ్. ఏం చెప్పుకోవాలి? అలా గిఫ్టు రావడం బాగానే ఉంది కానీ తనేమైనా టీనేజీ లవరా? ఓల్డేజీ ఫెలో గానీ. ఏదేమైనా భార్యకి చెప్పే యాలి. 'తను చిన్న పిల్ల. నా కెలాంటి దురుద్దేశమూ లేద'ని.

ఇంటి కొచ్చిన సుబ్బారావు కాళ్లయినా కడుక్కోకుండా' గిఫ్టెక్కడోయ్' అని అరిచాడు.

అందించిన భార్యతో అది తన జూనియర్ కావ్య పంపిందని చెప్పాడు. రేపర్ తెరవగానే ఉత్తరం కనిపించింది. ఇంకా డబ్బాలో ఏముందో తెలియదు. ఇంకో రేపర్ దాని చుట్టూ ఉంది. ఉత్తరం భార్య కంట బడ కూడదని ప్రయత్నిస్తే కుదరలేదు.' ఏదీ, నేను చదవొచ్చా' అని లాక్కుంది.'

'ఎందుకు కాదు?' అంటూ గుటక మింగి ఉత్తరం ఇచ్చాడు. చేతులు వణికాయి.

చదవడం మొదలు పెట్టింది.' సర్. ఈ రోజు నా పుట్టిన రోజు. ప్రేమికుల రోజు కూడా. అందుకనే నేను ప్రేమించే వ్యక్తుల్లో మొదటి వారి గా మీకు ఈ ప్రేమ కానుక పంపుతున్నాను. కానుకతో పాటు ఇంకో ఉత్తరం కూడా ఉంది. చదవండి. బై.'

ఒక ట్రాన్స్ లో ఉన్నట్టు మిగిలిన రేపర్ చింపాడు. కానుక బయటపడింది. అది ఒక డిజిటల్ మెషిన్. రక్తపోటు, సుగర్ లెవెల్ ఎప్పుడు బడితే అప్పుడు చూడొచ్చు.

ఇంకో పేపర్ లో మిగతా ఉత్తరం.' మిమ్మల్ని చూసిన మొదట్లోనే చని పోయిన నాన్న గుర్తుకువచ్చారు. తర్వాత మీరు కూడా అలా అనిపించేలా నన్ను చూసుకొంటున్నారు. నాన్నతో ఉన్నట్లుగానే హాయిగా ఉంటుంది మీరు దగ్గర ఉంటే. నాన్న తన ఆరోగ్యాన్ని నెగ్లెక్ట్ చేసి చిన్న వయసులోనే మాకు దూరమయ్యారు. మిమ్మల్ని అలా కానివ్వకూడదు. ఈ రెండు కానుకలూ మీ ఆరోగ్యాన్ని మీకు రోజూ గుర్తు చేస్తాయని భావిస్తున్నాను. ఉంటానుసర్. ప్రేమతో, కావ్య.

"మీ ఆరోగ్యం మీద అందరికీ శ్రద్ధే. నా సంగతే ఎవరికీ అక్కర్లేదు" గొణుక్కుంటూ వెళ్లింది భార్య.

" నేనున్నాను కదా! ఏదీ చెయ్యిచాపు బీపీ చూస్తాను" వెంట బడ్డాడు సుబ్బారావు..' క్యాసే క్యా హెూగయా పాట హమ్ చేస్తూ.

**డా.డి.వి.జి. శంకరరావు,మాజీ ఎంపీ. 9440836931.**

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :

suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# సినిమా రివ్యూ



అప్సరా రాణి మీద గ్లామరస్ లేడీ ఇమేజ్ పడింది. రామ్ గోపాల్ వర్మ దర్శకత్వంలోని సినిమాల్లో ఆవిడ చేసిన క్యారెక్టర్లు అటువంటివి. స్కిన్ షోకి చాలా దూరంగా ఆవిడ నటించిన సినిమా 'రాచరికం'. ఇందులో వరుణ్ సందేశ్ విలన్ షేడ్ ఉన్న రోల్ చేశారు. విజయ్ శంకర్ హీరో. సురేష్ లంకలపల్లి దర్శకత్వంలో ఈశ్వర్ నిర్మించిన ఈ పొలిటికల్ డ్రామా ఎలా ఉంది? రాయలసీమ నేపథ్యంలో తీసిన ఈ సినిమాలో ఏం చూపించారు? అంటే...

**కథ :**

రాయలసీమలోని రాచకొండలో రాజారెడ్డి (శ్రీకాంత్ అయ్యంగార్) తిరుగులేని రాజకీయ శక్తిగా ఎదుగుతాడు. సాధారణ ఎమ్మెల్యేగా తన ప్రయాణం ప్రారంభించిన అతను... పాతికేళ్లలో ముఖ్యమంత్రి సీటుకు బలమైన అభ్యర్థిగా ఎదుగుతాడు. రాచకొండ నియోజకవర్గంలో ఎన్నికలు లేకుండా ప్రతిసారి తన ఏకఛత్రాధిపత్యం చూపిస్తాడు.

రాజారెడ్డి కుటుంబం విషయానికి వస్తే... వారసుడు కావాలని అమ్మాయి పుట్టిన ప్రతిసారి పురిటిలో చంపేస్తాడు. అయితే... భార్గవి (అప్సరా రాణి) మాత్రం దేవుడి దయతో బతుకుతుంది. ఆమె తర్వాత వివేక్ రెడ్డి (వరుణ్ సందేశ్) జన్మిస్తాడు. శివ (విజయ్ శంకర్)తో కూతు రు ప్రేమలో పడిందని తెలిసి తన రాజకీయ అవసరాల కోసం రాక్షసుడి లాంటి బైరెడ్డి (విజయ్ రామరాజు)కి ఇచ్చి పెళ్లి చేస్తాడు. బైరెడ్డి మీద మొదలైన వరుస ఎటాక్స్ నుంచి ముఖ్యమంత్రి కావాలనే రాజారెడ్డి కలలను అడ్డుకున్నది ఎవరు? సీఎం సీటు కోసం అక్క భార్గవి, తమ్ముడు వివేక్ రెడ్డి మధ్య ఎటువంటి యుద్ధం జరిగింది? అప్పుడు తండ్రి ఏం చేశాడు? రాయలసీమ మార్క్ రాజకీయాల్లో ఎంత మంది మరణించారు? రక్తం ఏరులై ఎలా పారింది? అనేది మిగతా సినిమా.

**విశ్లేషణ :**

రాయలసీమ రక్త రాజకీయాల నేపథ్యంలో వచ్చిన సినిమాలు అన్నిటిలో 'అరవింద సమేత వీర రాఘవ' కాస్త భిన్నంగా ఉంటుంది. 'మనకు పాలు ఇచ్చి పెంచిన తల్లులు మనల్ని పాలించలేరా?' అంటూ మహిళలు ఎందులోనూ తక్కువ కాదనే సందేశాన్ని ఎన్టీఆర్ లాంటి స్టార్ హీరో చేత త్రివిక్రమ్ చెప్పించారు. రాచరికం సినిమాలోనూ అటువంటి సందేశాన్ని ఇచ్చారు. అయితే... మరి రా అండ్ రస్టిక్ ఫిల్మ్ ఇది.

'రాచరికం' చిత్రానికి సురేష్ లంకలపల్లి రచయిత దర్శకుడు. ఆయన ఎంపిక చేసుకున్న పాయింట్ బావుంది. అయితే, ఆ పాయింట్ చెప్పడానికి రాసుకున్న సన్నివేశాల్లో కొత్తదనం లోపించింది. ఎన్నో సినిమాల్లో చూసిన నక్సలిజం, ఫ్యాక్షనిజం, మహిళల్ని లైంగిక అవసరాల కోసం వాడుకునే కామాంధుల నైజం వంటివి మరోసారి తెరపై చూపించారు. రొటీన్ సీన్స్ ఉన్నాయి. అమ్మాయి కేవలం సుఖం అందించడానికి మాత్రమే అనుకునే భర్త, ఆడపిల్లలు వద్దనుకునే తండ్రి, కుల వివక్ష... వీటన్నిటినీ ఒక ప్యాకేజీలో కమర్షియల్ రా అండ్ రస్టిక్ సినిమాగా చెప్పడంలో సక్సెస్ అయ్యారు. ఒక దశలో ప్రధాన పాత్రలను ఎంత బలవంతులుగా చూపించారో, ఆ తర్వాత ఆ స్థాయిలో ముందుకు తీసుకు వెళ్ళలేదు. అప్సరా రాణి ప్రేమ కథ, ఆ కుల వివక్షను కొత్తగా ప్రజెంట్ చేసి ఉంటే బాగుండేది.

పురుషాధిక్య ప్రపంచంలో మహిళలు చేయలేనిది అంటూ ఏదీ లేదని ఇచ్చిన సందేశం బావుంది. అయితే... మహిళల మీద రాసిన కొన్ని డైలాగులు శృతి మించాయి. కథనం పరంగా కొత్తదనం లేదు. కానీ, నెక్స్ట్ ఏం జరుగుతుందో చెప్పవచ్చు. కానీ, కొంతలో కొంత ఆ జరిగేది ఆసక్తిగా చూసేలా తీశారు. కెమెరా వర్క్ బావుంది. రా అండ్ రస్టిక్ ఫీల్ రావడంలో సక్సెస్ అయ్యారు. కలర్ గ్రేడింగ్ బావుంది. వెంగీ పాటల్లో కొత్తదనం లేదు. మెలోడీలు కొన్ని బావున్నాయి. నేపథ్య సంగీతంలో మరింత ఇంటెన్స్ అవసరం. ఎలివేట్ చేయాల్సిన చోట అనుకున్న స్థాయిలో ఆర్ఆర్ లేదు. ఈశ్వర్ నిర్మాణ విలువలు బావున్నాయి. కథకు తగ్గట్టు రాజీ పడకుండా ఖర్చు చేశారు. యాక్షన్ సన్నివేశాలు చూస్తే చిన్న సినిమా అన్నట్టు ఉండదు.

'రాచరికం' సినిమా అప్సరా రాణికి కెరీర్ టర్నింగ్ అని చెప్పవచ్చు. ఆమె కేవలం గ్లామర్ డాల్ మాత్రమే కాదని, ఆమెలో నటి కూడా ఉందని కొన్ని సన్నివేశాలు చెప్పాయి. అమ్మవారిగా చూపించే సీన్ బావుంది. వరుణ్ సందేశ్ విలనిజం చూపించారు. వాయిస్ మాడ్యులేషన్ బావుంది. కానీ, ఆ పెట్టుడు మీసం అసలు సెట్ కాలేదు. శివ, ఈశ్వర్ తమ తమ పాత్రల్లో చక్కగా నటించారు. బైరెడ్డి రోల్ చేసిన విజయ్ రామరాజును చూస్తే నిజంగా రాక్షసుడు అన్నట్టు కనిపించారు. 'వీడు చస్తే బావుండు' అని ప్రేక్షకులు ఫీలయ్యేలా నటించారు. ఆయన లుక్, యాక్టింగ్ చూస్తే పెద్ద సినిమాల్లో విలన్ రోల్స్ కోసం ట్రై చేయవచ్చు. శ్రీకాంత్ అయ్యంగార్ తన రెగ్యులర్ డైలాగ్ డెలివరీ, నటనతో తండ్రి పాత్ర చేశారు.

'రాచరికం' సినిమాలో తండ్రి పేరు రాజారెడ్డి కావడం... ముఖ్యమంత్రి కావాలని బ్రదర్ అండ్ సిస్టర్ మధ్య జరిగిన యుద్ధం... రాయలసీమలో బలమైన నేపథ్యం ఉన్న కుటుంబానికి దగ్గర దగ్గరగా ఉన్నవే. కథ, కథనం ఊహించేలా ఉన్నప్పటికీ... రా అండ్ రస్టిక్ ఫిల్మ్ కావడంతో స్క్రీన్ మీద సన్నివేశాలు కొత్తగా ఉంటాయి. నటుడిగా వరుణ్ సందేశ్, నటిగా అప్సరా రాణికి కొత్త రూట్ వేసిన సినిమా. ఇదొక డీసెంట్ పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్. రాజకీయ నేపథ్యంలో సినిమాలను ఇష్టపడే ప్రేక్షకులను శాటిస్ఫై చేస్తుందంటే!

---



సంక్రాంతికి తమిళంలో విడుదలైన 'మద గజ రాజా' భారీ విజయం సాధించింది. సుమారు 50 కోట్లకు పైగా కలెక్ట్ చేసింది. విశాల్ హీరోగా సుందర్ సి దర్శకత్వం వహించిన ఈ సినిమా స్పెషాలిటీ ఏమిటంటే... 12 ఏళ్ళ తర్వాత విడుదల కావడం! ఇందులో అంజలి, వరలక్ష్మీ శరత్ కుమార్ హీరోయిన్లు. తమిళంలో విజయం సాధించడానికి కారణం ఏమిటి? తెలుగు ప్రేక్షకులకు నచ్చే అంశాలు ఏమున్నాయి? అంటే...

**కథ :**

రాజు... ఎంజీఆర్... మద గజ రాజా (విశాల్) అరకులో కేబుల్ ఆపరేటర్. అతని తండ్రి ఎస్సై. పదేళ్ల తర్వాత ఊరు వచ్చిన ఓ కేసులో ముద్దాయి కుమార్తె మాధవి (అంజలి)తో ప్రేమలో పడతాడు. అయితే, తండ్రి వల్ల ప్రేమకు బ్రేక్ పడుతుంది. సరిగ్గా ఆ సమయంలో చిన్ననాటి స్కూల్ మాస్టర్ నుంచి ఫోన్ రావడంతో ఆయన కుమార్తె పెళ్లికి వెళతాడు. అక్కడ బాల్య స్నేహితులు కలుస్తారు. మాయ (వరలక్ష్మీ శరత్ కుమార్) పరిచయం అవుతుంది.రాజు స్నేహితులు ముగ్గురికీ ఒక్కో సమస్య ఉంటుంది. టీచర్ కుమార్తె పెళ్లిలో మరో సమస్య. వాటిని ఎలా పరిష్కరించాడు? ఏకంగా ముఖ్యమంత్రిని తన కంట్రోల్లోకి తెచ్చుకోగల మీడియా టైకూన్ కాకర్ల విశ్వనాథ్ (సోనూసూద్)కు సవాల్ విసిరిన రాజు ఎటువంటి పరిణామాలు ఎదుర్కొన్నాడు? మంత్రి సత్తిపండు (మనోబాల)ను రాజు ఎలా వాడుకున్నాడు? చివరకు ఏం జరిగింది? అనేది సినిమా చూసి తెలుసుకోవాలి.

**విశ్లేషణ :**

కమర్షియల్ ఫార్మాటులో సినిమాలు తీయడం దర్శకుడు సుందర్ సి స్టైల్. వంద కోట్లకు పైగా వసూలు చేసిన 'అరణ్మణై 4' లేదా అంతకు ముందు తీసిన సినిమాలు కావచ్చు... ప్రతిదీ కమర్షియల్ పంథాలో తీసిన సినిమాలే. హీరోయిజం, కామెడీ, హీరోయిన్స్ గ్లామర్... మాస్ జనాలు మెచ్చే అంశాలు తన సినిమాలో ఉండేలా చూసుకుంటారు సుందర్ సి. ఇప్పుడీ 'మద గజ రాజా'లోనూ అంతే.

సీఎంను శాసించే శక్తి ఉన్న వ్యక్తిని సామాన్యుడు ఎలా ఢీ కొట్టాడు? ఇదీ క్లుప్తంగా 'మద గజ రాజా' కథ. ఇటువంటి కథల్లో హీరోకి బుద్ధిబలం అయినా ఉండాలి లేదా కండబలం అయినా ఉండాలి. శక్తిశాలిని తెలివితో అయినా బురిడీ కొట్టించాలి లేదా తన బలంతో అయినా కొట్టాలి. కానీ, సుందర్ సి కామెడీని ఎంచుకున్నారు. కథ మొదలైనప్పటి నుంచి చివరి వరకు కామెడీ మీద ఆయన భారం వేశారు. లాజిక్ అనేది ఒకటి ఉంటుందని ఒక్కటంటే ఒక్క పాయింట్లోనూ ఆలోచించలేదు. ఓ 12 ఏళ్ల క్రితం రాసిన కథ, తీసిన సినిమా ఎలా ఉంటాయో... 'మద గజ రాజా' కూడా అలాగే ఉంది. అందులో డౌట్ లేదు.

సోనూసూద్ పెద్ద వ్యాపారవేత్త. సీఎంని సైతం తన కాళ్ళ దగ్గరకు రప్పించుకోగలడు. అతని పీఏ దగ్గరకు ఒక సామాన్యుడు వచ్చి తాను సీబీఐ అంటే బాస్ దగ్గరకు తీసుకు వెళతాడు. ఫోన్ చేసి 'నేను సీఎం' అంటే బాస్ కి ఫోన్ ఇస్తాడు. సుందర్ సి కామెడీలో ఇవన్నీ భాగమే. సీన్ టు సీన్ కంటిన్యుటీ ఉండదు. ఎక్కడ కట్ చేసి ఎక్కడికి వెళ్లారో అర్థం కాదు. ఫస్టాఫ్ కథ ఒకలా ఉంటే... సెకండాఫ్ కథ మరోలా ఉంటుంది. రెండు వేర్వేరు సినిమాలు అన్నట్టు ఉంటుంది. సినిమాటిక్ లిబర్టీస్ తీసుకుని కమర్షియల్ ప్యాకేజీలో కామెడీ సినిమా తీశారు. ఆ జానర్ ఎంజాయ్ చేసే ప్రేక్షకులను దృష్టిలో పెట్టుకుని వాళ్లకు కావాల్సిన అంశాలు ఉండేలా చూసుకున్నారు. కొత్తదనం కోరుకునే ప్రేక్షకులకు క్రింజ్ అని కూడా ఫీలవచ్చు. 'మద గజ రాజా'లో దర్శకుడు సుందర్ సి సూపర్ సక్సెస్ కొట్టిన విషయం ఏదైనా ఉందంటే... అది కామెడీ! సంతానం కోసం రాసిన పంచ్ డైలాగ్స్, ఆ ట్రాక్ తీసిన విధానం మెజారిటీ మాస్ జనాలను మెప్పిస్తుంది. హీరోయిన్లను చాలా గ్లామరస్గా చూపించారు. విజయ్ ఆంటోనీ సంగీతం అందించిన పాటలు 12 ఏళ్ళ క్రితం కమర్షియల్ సినిమాలను గుర్తు చేశాయి. సదా ప్రత్యేక గీతం 'తుంబకి తొంబ' బీట్ బావుంది. అయితే, సినిమాలో నేపథ్య సంగీతం ఎక్కడో విన్నట్టు ఉంటుంది. కెమెరా వర్క్, ఎడిటింగ్, ప్రొడక్షన్ వేల్యూస్ 12 ఏళ్ల క్రితం సినిమాకు ఉన్నట్టు ఉన్నాయి. సాధారణంగా సుందర్ సి సినిమాను చుట్టేస్తారని పేరుంది. పైగా, ఇది 12 ఏళ్ళ క్రితం సినిమా. టెక్నికల్ పరంగా అప్పటికి, ఇప్పటికి ఎన్నో మార్పులు వచ్చాయి. సో... ఆ లెక్కన చూస్తే ఈ సినిమా చాలా పూర్గా ఉంటుంది.

హీరోగా విశాల్ ఇటువంటి క్యారెక్టర్లు, సినిమాలు 12 ఏళ్లలో కొన్ని చేశారు. కానీ, ఈ సినిమాలో యంగ్గా ఉన్నారు. వింటేజ్ విశాల్ కనిపించారు. పన్నెండేళ్ల క్రితం తీసిన సినిమా కదా! ఫేస్లో అప్పటి ఇన్నోసెన్స్ ఉంది. హ్యాండ్సమ్గా ఉన్నారు. అంజలి, వరలక్ష్మి శరత్ కుమార్ కమర్షియల్ హీరోయిన్ రోల్స్ చేశారు. గ్లామర్ షోతో సందడి చేశారు. ఆర్టిస్టులు అందరిలోనూ హైలైట్ అంటే... సంతానం, 'దివంగత' మనోబాల. బి, సి సెంటర్లలో వాళ్ళ మాస్ కామెడీకి విజిల్స్ పడతాయి.

కథ, స్క్రీన్ ప్లే, లాజిక్స్ వంటివి ఆలోచించకుండా జస్ట్ మాస్ కామెడీ ఎంజాయ్ చేసే ప్రేక్షకుల కోసం తీసిన చిత్రమిది. కమర్షియల్ సినిమా ఎంజాయ్ చేసే ఆడియన్స్ను ఎంటర్టైన్ చేస్తుంది. ఇంటర్వెల్ ముందు సంతానం, ఇంటర్వెల్ తర్వాత మనోబాల... నవ్వించారు. డెడ్ బాడీతో ఆ కామెడీ ఏంటని ఆలోచిస్తే కష్టం. సో... బ్రెయిన్ పక్కన పెట్టేసి కామెడీ ఎంజాయ్ చేయాలంతే!

(గమనిక: వ్యక్తిగత జాతకము అనగా వ్యక్తి పుట్టి నపుడు అతని సమయం, స్థలం, జన్మ వివరాలు ఆధారముగా నిర్మించిన జన్మకుండలి ప్రకారము వ్యక్తికి నడుస్తున్న దశలు, అంతర్దశలు ప్రధానము. గోచారం ఫలితాలు చూసుకునేటప్పుడు ప్రధానముగా వ్యక్తిగత జాతకము లోని దశ అంతర్దశలు కూడా కలిపి చూసుకోవాలి. గోచార రీత్యా రాశి ఫలాలు అశుభము గా ఉండి దోషాలు ఉన్నప్పటికీ, జననకాల దశ ఫలములు శుభము గా ఉంటే రాశి ప్రస్తుత అశుభ ఫలితాలు స్వల్పంగానే ఉంటాయి. చిన్న చిన్న పరిహారాలు పాటించి శుభ ఫలితాలు పొందగలరు)

నిర్వహణ :
స్వర్ణకంకణ సన్మానిత, జ్యోతిష్య చూడామణి, జ్యోతిర్వాస్తు ప్రజ్ఞా విశారద
డా॥ఈడ్పుగంటి పద్మజారాణి
91 9849250852,
91 7506976164
padma.suryapaper@gmail.com



# 2.2.2025 నుంచి 9.2.2025 వరకు



## మేష రాశి
అశ్విని 1,2,3,4 పాదములు , భరణి 1,2,3,4 పాదములు కృత్తిక 1వ పాదము

ప్రారంభంలోశారీరక శ్రమ అధికంగా ఉంటుంది తగిన విశ్రాంతి తీసుకోవాల్సిన అవసరం ఉంది.ఆరోగ్యం మీద ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారు ముఖ్యంగా కంటికి సంబంధించిన విషయాలలో జాగ్రత్తలు అవసరము.ఆధ్యాత్మిక వ్యక్తుల్ని కలుసుకుంటారు వారి ఆశీస్సులు తీసుకుంటారు ట్రస్టులు మొదలైన వాటికి విరాళాలు ఇస్తారు. వృత్తిపరంగా అధిక బాధ్యతలు ఆలోచనలు మొదలైన వాటి వల్ల శ్రమ, సమయానికి ఆహార స్వీకరణ తీసుకోకపోవడం వల్ల కొంత అనరోగ్య భావనలు. వారం మధ్యలో వ్యక్తిగత ఆలోచనలు బాగుంటాయి శారీరక శ్రద్ధ పెరుగుతుంది నిర్ణయాలు తీసుకుంటారు మీ యొక్క వృత్తిలో నూతన అభివృద్ధి కొరకు విశేషంగా శ్రమ పడతారు. జీవిత భాగస్వామితో కలిపి కొత్త నిర్ణయాలు తీసుకుంటారు.



## వృషభరాశి
కృత్తిక 2,3,4 పాదములు ,రోహిణి 1,2,3,4 పాదములు మృగశిర 1,2 పాదములు

ప్రారంభంలోకుటుంబానికి సంబంధించిన ఆర్థిక లాభాలు, ఒక సమాచారం ఆలోచనలు కలిగిస్తుంది.మీ సేవలకు తగిన గుర్తింపు గౌరవం లభిస్తుంది దూర ప్రదేశాల్లో ఉండే మిత్రులతో సంభాషణ.వచ్చిన లాభాలను సద్వినియోపరుచుకునే విషయంలో కూడా అనాసక్తి వైరాగ్య భావనలు. వారసత్వ పాస్తుల విషయంలో కుటుంబ వ్యక్తులతో అభిప్రాయ బేధాలు రాకుండా జాగ్రత్త పడాలి. వారం మధ్యలో కుటుంబపరమైన ముఖ్య కార్యక్రమాలు, దైవ సందర్శన, ఖర్చులు అధికంగా ఉంటాయి. నిద్రలేమి ఆహార లోపం చికాకును కలిగిస్తాయి. ఇప్పటిదాకా మందకొడికే సాగిన ఆర్థిక విషయాలు ఓ కొలిక్కి వస్తాయి. వారం చివరిలోనూతన విషయాలు వింటారు. నిర్ణయాలు తీసుకుంటారు. అయినప్పటికీ ఆత్మవిశ్వాసం చాలా తక్కువగా ఉంటుంది



## మిధున రాశి
మృగశిర 3,4 పాదములు, ఆరుద్ర 1,2,3,4 పాదములు పునర్వసు 1,2,3 పాదములు

వారం ప్రారంభంలోవృత్తికి సంబంధించిన విషయాలు మీద ఆసక్తి తక్కువగా ఉంటుంది.ఖర్చులు శక్తికి మించి ఉండడం వల్ల చికాకులు పెరుగుతాయి.రహస్య శత్రువుల వల్ల నైపుణ్యాలు పెరుగుతాయి కృషి పెరుగుతుంది. మీ తెలివి తేటలతో వాటిని అధిగమించగలుగుతారు. అనవసర వ్యక్తుల జోక్యం వల్ల వృత్తిలో చికాకులు అధికం. చేస్తున్న వృత్తి మారే ఆలోచనలు అధికం చేస్తారు. అలాంటి ఆలోచనలు నియంత్రించుకుంటూ యోగా మెడిటేషన్ మొదలైనవి చేయడం మంచిది. విద్యార్థులు విద్యకి సంబంధించిన విషయాలలో చాలా గట్టిగా కృషి చేస్తారు. వారం మధ్యలో ఆర్థిక సంబంధమైన విషయాలు కొంతవరకు అనుకూలంగా ఉంటాయి.



## కర్కాటక రాశి
పునర్వసు 4వ పాదము పుష్యమి 1,2,3,4 పాదములు ఆశ్లేష 1,2,3,4 పాదములు

వారం ప్రారంభంలోఉన్నత విద్య కొరకు ప్రయత్నం చేసే వారికి అనుకూలంగా ఉంటుంది దూర ప్రయాణాలకు అవకాశం ఉంటుంది ఆధ్యాత్మిక ప్రదేశాలు సందర్శించడానికి ప్రయత్నాలు చాలా వరకు అనుకూలంగా ఉంటాయి. సామాజిక సేవ చేస్తారు,తగిన గుర్తింపు ఆశించిన స్థాయిలో లభ్యం అవటం లేదని ఒక రకమైన అసంతృప్తి ఉన్నప్పటికీ మీ పుణ్య బలముతో దాన్ని జయించే ప్రయత్నాలు చేస్తారు. తండ్రి పెద్దలు గురువుల ఆశీస్సుల లభ్యమవుతాయి.జీవిత భాగస్వామి యొక్క ఆర్థిక విషయాలు అనుకూలంగా ఉంటాయి . వారం మధ్యలో వృత్తికి సంబంధించి నిర్ణయాలు మార్పు చెందుతాయి, ముఖ్యంగా జీవిత భాగస్వామికి వృత్తిపరమైన అభివృద్ధి ఏర్పడుతుంది. రుణములు చెల్లించుటకు మీరు చేసే ప్రయత్నాలు చాలా వరకు అనుకూలంగా ఉంటాయి.



## సింహ రాశి
మఖ 1,2,3,4 పాదములు, పుబ్బ 1,2,3,4 పాదములు ఉత్తర 1వ పాదము

వారం ప్రారంభంలోరహస్య శత్రువుల వల్ల ఇబ్బంది అధికంగా ఉంటుంది. ఆరోగ్య విషయంలో శ్రద్ధ తీసుకోవాలి , ముఖ్యమైన విషయాలు వాయిదా పడతాయి ప్రయాణాల విషయం జాగ్రత్తలు తీసుకుంటూ ముందుకు వెళ్లాలి. నూతన ప్రదేశాలలో ఆహార స్వీకరణ, ఆరోగ్య విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.వస్తువులని అజాగ్రత్తగా వదిలేయకూడదు ప్రయాణాలలో నూతన వ్యక్తులని నమ్ముతూ ముందుకు వెళ్లేటప్పుడు ఆచితూచి వ్యవహరించాలి. తండ్రి యొక్క బంధువులు మీ ఇంటికి రాక,చేసే కార్యక్రమాల్లో అసంతృప్తి, ఆధ్యాత్మిక అంశాల్లో ఆటంకాలు, దూర ప్రయాణాలు, విద్యార్థులు పోటీలలో శ్రమతో విజయాలు, విదేశీ విద్యకై ఆలోచనలు, ఆకస్మిక ధన రాబడి, భాగస్వామ్యం వ్యవహారాల్లో నూతన ఆలోచనలు,



## కన్యా రాశి
ఉత్తర 2,3,4 పాదములు, హస్త 1,2,3,4 పాదములు చిత్త 1,2 పాదములు

వారం ప్రారంభంలో దూర ప్రయాణాలకు అవకాశం. జాయింట్ వెంచర్స్ గురించి దృష్టి సారిస్తారు. ఆధ్యాత్మికుల దీవె నలు అందుకుంటారు. జీవిత భాగస్వామి అభిప్రాయ బేధాలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. మీ విషయంలో శ్రద్ధతో నిర్ణయాలు, భాగస్వామ్య విషయాల్లో అశ్రద్ధ ఉండడం వల్ల అపార్థాలకు అవకాశం ఉంది. వారం మధ్యలో సంతానం యొక్క ఆరోగ్యమే శ్రద్ధ తీసుకుంటారు. మీ ఆలోచనలు మీకే వ్యతిరేకంగా ఉండడం వల్ల కొన్ని ఇబ్బందులు ఎదుర్కొంటారు..సంతానముతో కలిసి వారి అభివృద్ధి విష యంలో నూతన నిర్ణయాలు చేస్తారు. ఉపాసన విషయంలో ఆటంకాలు. కుటుంబంలోని ఇష్టమైన వ్యక్తుల కొరకు ఖర్చులు అధికంగా ఉంటాయి. జీవిత భాగస్వామి వృత్తిపరమైన అభివృద్ధి. కమ్యూనికేషన్ బాగుంటుంది.



## తులారాశి
చిత్త 3,4 పాదములు స్వాతి 1,2,3,4 పాదములు , విశాఖ 1,2,3 పాదములు

ప్రారంభముఆరోగ్య రీత్యా తగిన జాగర్తలు అవసరం. ఉద్వేగం కోపం నియంత్రించుకోవాలి. .సామజికసేవ చేస్తారు. ఆధ్యాత్మిక వ్యక్తుల కలయిక, పుణ్యనదీ స్నానములు,మీ సంబంధ న్యాయ విషయములకై మంతనములు. ఖర్చులు నియాంత్రించుకోవాలి. అప్పులు చేసితీర్చే ప్రయత్నాలు. శత్రువులు ఇబ్బంది చికాకులు ,రోగనిరోధక శక్తి పెంపొందించుకోవాలి. ఋణముల విషయం లో అప్రమత్తం అనవసరస్నేహాలకై వృధా ఖర్చులు, అలవాట్లు వలన ఇబ్బందులు. వారము మధ్యలో జీవిత భాగస్వామి ద్వారా ఆర్థిక సహకారము. కుటుంబములో కొంత ఆహ్లాద వాతావం-ణము. విద్యార్థులు శ్రమ అధికము.తల్లి తండ్రుల సలహా తోడ్పా టు. వారము చివరిలోమానసిక ఆరోగ్యము శ్రద్ధ.ఆహారము కొత్త ప్రదేశాల్లో తీసుకునేటపుడు జాగర్త



## వృశ్చిక రాశి
విశాఖ 4 పాదము అనురాధ 1,2,3,4 పాదములు, జ్యేష్ట 1,2,3,4 పాదములు

ప్రారంభముల్లో విద్యార్థులకు విద్యా సంబంధ అంశాల్లో రాత నైపుణ్యాలు తగిన విధంగా ఆసక్తి పెంచుకోవాలి. ఉపసనాబలం పైన శ్రద్ధ తీసుకుంటూ నైరశ్యాన్ని దూరం చేసుకుని ముందుకు సాగాలి. ఆలోచనలో ఆలస్యాలు ఉన్నప్పటికీ ముఖ్యమైన శ్రేయోభిలాషుల యొక్క సలహా సహకారంతో సమస్యల అధికమిస్తారు.డివియేషన్ను స్నేహ సంబంధాలు వల్ల విద్యా సంబంధ ఇబ్బంది అధికంగా ఉంటాయి. మానసిక ఒత్తిడి సమస్యలు అధికంగా ఉన్నప్పటికీ యోగ మెడిటేషన్ మొదలైంది చేయడం వల్ల మంచిది. వారం మధ్యలో గవర్నమెంట్ నుంచి రావలసిన ధనాన్ని ఆకస్మికంగా అందుకుంటారు. కుటుంబంలో వ్యక్తులకి వృత్తి కొరకు అవకాశాలు లభిస్తాయి. వారం చివరిలో మిత్రులతో కలిసి ప్రయాణాలు, సరదా ప్రదేశాలకు వెళ్లడానికి అవకాశాలు. సంతానం విషయంలో నూతన నిర్ణయాలు



## ధనస్సు రాశి
మూల 1,2,3,4 పాదములు పూర్వాషాడ 1,2,3,4 పాదములు ఉత్తరషాడ 1వ పాదము

ఈ రాశి వారికి .విద్యాపరమైన నూతన విషయాలు తెలుసుకుంటారు తల్లి యొక్క ఆరోగ్యం మీద ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుంటారు విద్యార్థులకు విద్యాపరమైన విషయాలు మీద తగిన శ్రద్ధ తీసుకోవాలి. ముఖ్యంగా పరీక్షలు రాసేటప్పుడు శ్రీహయగ్రీవాయనమః మంత్రాన్ని పట్టించడం చాలా మంచిది.గృహవాతావరణం, ముఖ్యంగా గృహంలో చిన్న పాటి రిపేర్లు వాహనానికి సంబంధించిన అంశాలు కొంత చికాకులు కలిగిస్తుంది. అయినప్పటికీ వాటిని మీ యొక్క తెలివితేటలతో అధిగమిస్తూ ముందుకు వెళతారు వారం మధ్యలో నూతన సృజనాత్మకమైన నిర్ణయాలు అనుకూలంగా ఉంటాయి. ఉద్వేగాలని నియంత్రించుకుంటూ ముందుకు వెళ్లవలసిన అవసరం ఉంది. సంతానం యొక్క అభివృద్ధి విషయంలో కొత్త విషయాలు వింటారు.



## మకర రాశి
ఉత్తరషాడ 2,3,4 పాదములు, శ్రవణం 1,2,3,4 పాదములు ధనిష్ట 1,2 పాదములు

వారం ప్రారంభంలో ప్రయాణం విషయంలో జాగ్రత్తగా ఉండాలి. మధ్యవర్తిత్వాలు అగ్రిమెంట్లు పనికిరాదు.వ్యక్తుల సహకారం తీసుకోవడానికి మనసు నిరాకరిస్తుంది. కమ్యూనికేషన్ విషయంలో కొంత ఇబ్బందులు అధికంగా ఉంటాయి మాట్లాడవలసిన సమయంలో మాట్లాడకపోవడం వల్ల కూడా కొన్ని అవకాశాలు కోల్పోయే రీత్యా మీరెంత జాగ్రత్తలు తీసుకుంటూ ముందుకు వెళ్లాలిఆత్మీయ వ్యక్తుల సహకారంతో చెప్పవలసిన మాటలను చక్కగా చెబుతూ ఫలితాలు సాధించాలి. వారం మధ్యలో గృహ వాతావరణం వాహనాన్ని సంబంధించిన విషయాలు, సౌకర్యాలు, నూతన గృహ నిర్మాణ విషయంలో ఆగిన పనులు కొంత చర్చకు రావడం జరుగుతుంది. ఆర్థికంగా కొంత చికాకులు ఉన్నప్పటికీ అధిగమిస్తారు.



## కుంభ రాశి
ధనిష్ట 3,4 పాదములు శతభిషం 1,2,3,4 పాదములు, పూర్వాభాద్ర 1,2,3 పాదములు

వారం ప్రారంభంలో ఆర్థికంగా ఖర్చులు అధికంగా ఉంటాయి రావలసినదని రావడంలో కొంత ఆలస్యాలు ఉంటాయి. నాయకత్వ లక్షణాలు పెరుగుతాయి.ఇచ్చిన మాట నిలబెటుకోవడం కొంత కష్టంగా ఉంటుంది కుటుంబ వ్యవహారాలలో ఇతరుల జోక్యం కొంత విసుగును కలిగిస్తుంది. వారం మధ్యలో వృత్తికి సంబంధించిన విషయాలలో అవలీలగా ముందుకు వెళతారు. ఆగుతూ వస్తున్న పనులు ముందుకు పెడతాయి. సంకల్ప బలం పెరుగుతుంది కమ్యూనికేషన్ బాగుంటుంది వ్యక్తులు సహకరిస్తారు మిత్రులతో కలిసి చర్చలు చేసి నూతన ఆలోచనలకు శ్రీకారం చుడతారు. దగ్గర ప్రయాణాలు చేస్తారు. మిత్రుల కొరకు ఖర్చులు అధికం చేస్తారు. కుటుంబంలోని వ్యక్తులతో చర్చలు చేసి స్థిర ఆస్తుల కొరకు నిర్ణయాలు తీసుకోవడానికి అవకాశం.



## మీనరాశి
పూర్వాభాద్ర 4 వ పాదము ఉత్తరాభాద్ర 1,2,3,4 పాదములు రేవతి 1,2,3,4 పాదములు

వారం ప్రారంభంలోమానసిక ప్రశాంతత తక్కువగా ఉండటం వల్ల అందరికీ దూరంగా ఉంటారు. అయినప్పటికీ అవన్నీ మీ మనోబలంతో జయించే ప్రయత్నాలు చేయాలి. ప్రవచనాలు మొదలైన వాటి మీద ఆసక్తి అధికంగా ఉంటుంది . ఆధ్యాత్మిక ధోరణి, నైరాస్యమైన ఆలోచనలు, మీ మీద మీకు శ్రద్ధ తక్కువగా ఉంటుంది. ముఖ్యంగా తల్లి జీవిత భాగస్వామితో కలిసి ఆధ్యాత్మిక ప్రదేశాలను సందర్శించాలని కోరిక బలంగా ఉంటుంది. వారం మధ్యలో ఆర్థిక విషయాలు అనుకూలంగా ఉంటాయి కుటుంబ వాతావరణం అనుకూలంగా ఉంటుంది. వాయిదా పడుతూ వస్తున్నఎదురుచూస్తున్నధనాన్నికొంతైనాఅందుకుంటారు.విద్యార్థులకు విద్యాపరమైన వస్తువులు కొనుగోలు కొరకు ఖర్చుల అధికంగా ఉంటాయి.

అనుపమ పరమేశ్వరన్

